

# వినాయక నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి


**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబర్ 2

వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

2వ పేజీలో..


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 03, సెప్టెంబర్ 2025 16 పేజీలు




# పకడ్బందీగా.. పంటల సర్వే

**జిల్లాలో ప్రారంభించిన అధికారులు**

**అక్టోబర్ 25 నాటికి సర్వే పూర్తి చేసేలా చర్యలు**

**నవంబర్ 5 న తుది జాబితా విడుదల**

**ముగిసిన రైతు బీమా పథక దరఖాస్తుల గడువు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో తెలంగాణలో ఎక్కువ శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. భూమిని నమ్ముకున్న అన్నదాత ఆరుగాలం కష్టించి వివిధ పంటలు సాగు చేస్తూ వ్యవసాయ ఉత్పత్తుల పెంపుకు దోహదపడుతున్నాడు. అన్నదాత లేకపోతే అన్నం దొరకటం కష్టం. అన్నదాత ఆరోగ్యంగా ఉంటే ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు అన్నదాత సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఈ క్రమంలోనే రుణాల మాఫీ, కొత్తగా స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందించడం, సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయడం, విత్తనాలు, ఎరువులు అందించడంతోపాటు పంటలకు గిట్టుబాటు

2వ పేజీలో..



2 లో..

# నిర్మాణ పనులునాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలి

**54.3 కోట్లతో రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్**

**5.10 కోట్లతో నీటిపారుదల శాఖ సమీకృత కార్యాలయ భవనం**

**నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్**

కోదాడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అభివృద్ధి పనుల నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని నీటిపారుదల,




2 లో..

# తుది ఓటర్ల జాబితా విడుదల

**జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకోనున్న 5, 32,240 లక్షలమంది ఓటర్లు**

**పురుషులు 2,64,577 మంది ఓటర్లు**

**స్త్రీలు 2 67,661 మంది ఓటర్లు**

**జిల్లాలో మహిళల సంఖ్య అధికం**

**427 గ్రామ పంచాయతీలు, 3704 వార్డులకు ఎన్నికల సన్నాహాలు**

భువనగిరి, ప్రభాతవార్త

యాదాద్రి జిల్లా పరిధిలో ఎన్నికల అధికారులు తాజాగా తుది ఓటరు జాబితాలను ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 5,32,240.. వీరిలో పురుషులు 2,64,577 మంది, మహిళలు 2,67,661 మందిగా నమోదవ్వడం గమనార్హం. ఈసారి మహిళా ఓటర్ల సంఖ్య పురుషులనుమించిపోవడం విశేషంగా నిలిచింది. ఇది ఇలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అడ్డగూడూరు మండల పరిధిలో 17 గ్రామపంచాయతీలో 150 వార్డులు ఉండగా వాటి పరిధిలో ఇరవై మూడు వేల 22 మంది ఓటర్లు ఉండగా అందులో 11,320 మంది పురుష ఓటర్లు 11,702 మంది స్త్రీ ఓటర్లు నమోదయి ఉన్నారు. అలాగే ఆలేరు మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 140 వార్డు ఉండగా వాటి పరిధిలో అందులో 21, 537మంది ఓటర్లు ఉండగా

## పకడ్బందీగా పంటల సర్వే

**(మొదటి పేజీ తరువాయి..)**

ధర కల్పించి రైతుల అభివృద్ధికి ప్రభుత్వాలు పాటు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వము మరో అడుగు ముందుకు వేసి పంటల సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎంతమంది రైతులు ఉన్నారు, ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలు సాగు చేశారు, తదితర అంశాలన్నీ సర్వేలో పరిశీలించి సర్వే నెంబర్ల వారీగా వివరాలను నమోదు చేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో సోమవారము పంటల సర్వే కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయా గ్రామాలలో సర్వే ప్రారంభించారు. ఒక్కొక్క క్లస్టర్ లో 2000 ఎకరాల చొప్పున డిజిటల్ చేసి మిగిలినవి సాధారణ సర్వే చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక రూపొందించారు. అక్టోబర్ 25 నాటికి పంటల సర్వే పూర్తి చేసి అదే నెల 27న గ్రామపంచాయతీలలో వివరాలను ప్రదర్శిస్తారు. పంటల నమోదులో తప్పులు చోటు చేసుకుంటే మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం కూడా కల్పించారు. మార్పుల చేర్పుల అనంతరము పంటల సర్వేకు సంబంధించి తుది జాబితాను నవంబర్ 5 న విడుదల చేస్తారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక బద్దంగా ముందుకెళ్తున్నారు. ఇంతకుముందు చేసిన సర్వేలో పలు లోపాలు ఉండడంతో గుర్తించిన కేంద్ర ప్రభుత్వము డిజిటల్ సర్వే చేయాలని ఆదేశించింది. పంట చేతికి వచ్చిన తర్వాత ఉత్పత్తులను పరిశీలిస్తే తేడా వస్తుంది. దీంతో పకడ్బందీగా పంటల సర్వే చేయాలని కేంద్ర ప్రభుత్వము ఆదేశించటంతో రాష్ట్రంలో పంటల సర్వేకు శ్రీకారం చుట్టారు. డిజిటల్ సర్వేలో వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించాలి. ఈ క్రమంలో ఖచ్చితమైన రిపోర్టు అందుతుంది. అందుకు అనుగుణంగా ఉత్పత్తులను కూడా గుర్తించే అవకాశం కలుగుతుంది. క్షేత్రస్థాయిలో ఏఈవోలు పంటలను పరిశీలించినప్పుడు వాస్తవాలు తెలుస్తాయి. ఖచ్చితమైన సమాచారాన్ని రాబట్టవచ్చు. అయితే కొన్ని గ్రామాలలో డిజిటల్ పంటల సర్వే చేయనున్నారు. మరికొన్ని గ్రామాలలో సాధారణ సర్వే గతంలో మాదిరిగానే చేస్తారు. ప్రతి క్లస్టర్ పరిధిలో 2 వేల ఎకరాలలో డిజిటల్ పంటల సర్వే చేపట్టాలి. క్లస్టర్ లో పురుష ఏఈవోలు రెండు వేల ఎకరాలు, మహిళా ఏఈఓ లు 18 వందల ఎకరాల్లో సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వ్యవసాయ సిబ్బంది గ్రామాల్లో పంటల సర్వే చేసేటప్పుడు వివరాల నమోదు తో పాటు ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలి. సర్వే నెంబర్ తో పాటు రైతు పేరు,ఆధార్ నెంబర్ ,మొబైల్ నెంబర్ నమోదు చేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా రైతు ఎన్ని ఎకరాలలో పంటలు సాగు చేశారు వివరాలు సైతం రైతుల మొబైల్స్ కు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు. పంటలు సాగు చేయకపోతే నో క్రాప్ అని నమోదు చేయాలి. సూర్యాపేట జిల్లాలో 6.17 లక్షల ఎకరాల సాగు భూమి ఉంది. ఇందులో వరి 4,85,125 ఎకరాలు, పత్తి 91 వేల ఎకరాలు, కంది 2650 ఎకరాలు, పెసర 2,700 ఎకరాలు, వేరుశనగ 400 ఎకరాలు, మొక్కజొన్న 45 ఎకరాలు, మిర్చి 15వేల 150 ఎకరాలు, చెరకు 60 ఎకరాలు, ఆయిల్ ఫామ్ 4000 ఎకరాలు, పండ్లు కూరగాయలు 16200 ఎకరాలలో సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. వీటితోపాటు జిల్లాలో ఇతర పంటలు కూడా సుమారు 200 ఎకరాల వరకు సాగు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అనుకున్న సమయంలోపే పంటల సర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ సర్వే తో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రతి రైతు తమ పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ సిబ్బంది కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా రైతుల సంక్షేమ కార్యక్రమంలో భాగంగా రైతు బీమా పథకానికి దరఖాస్తుల గడువు ముగిసింది. సూర్యాపేట జిల్లాలో గడువు ముగిసే లోపు 1,63,480 మంది రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తులు చేసుకున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. వచ్చే సంవత్సరం ఆగస్టు 14 వరకు రైతు బీమా వర్తిస్తుంది. 202425 సంవత్సరంలో 1,63,549 రైతులు నమోదు చేసుకున్నారు. ఈ సంవత్సరం కొంతమేరకు నమోదు చేసుకున్న రైతుల సంఖ్య తగ్గింది. ఈ మధ్యకాలంలో పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నవారు పదకంలో చేరని వారు, 19 సంవత్సరాల వయస్సు నిండిన వారు సవరణల నిమిత్తం దరఖాస్తు చేసుకునేందుకు గత నెల 13వ వరకు అవకాశం ఇచ్చారు. దరఖాస్తులను అదే నెల 14 వరకు వ్యవసాయ సిబ్బంది ఆన్లైన్ ద్వారా ప్రభుత్వానికి పంపారు. 59 సంవత్సరాలు నిండిన వారిని పథకము నుంచి తొలగించారు. ఆగస్టు 15వ తేదీ నుంచి సంవత్సరం పాటు రైతులకు రైతు బీమా పథకం వర్తిస్తుంది. పథకంలో నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. రైతులను చైతన్యపరిచారు. ఈ పథకంలో నమోదైన రైతుల ప్రీమియమును రాష్ట్ర ప్రభుత్వమే జీవిత బీమా సంస్థకు చెల్లిస్తుంది. పథకంలో నమోదయి ఏ కారణంతో అయినా రైతు మృతి చెందితే కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా పరిహారం చెల్లిస్తారు. 2018లో ప్రారంభించిన ఈ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 5369 మంది రైతులు మృతి చెందగా వీరికి బీమా పరిహారం అందించారు. కొంతమంది బీమా పరిహారం ఇంకా అందాల్సి ఉంది. 202425 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో మృతి చెందిన కొంతమంది రైతులకు బీమా పరిహారము చెల్లించాల్సి ఉందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో 23 మండలాలు, ఐదు మున్సిపాలిటీలు, పెరిగిన గ్రామపంచాయతీ లతో కలుపుకొని 486 గ్రామాలు ఉన్నాయి. రైతు బీమా కూడా రైతు కుటుంబాలకు ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తుంది.

## నిర్మాణ పనులునాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలో రూ. 5.10 కోట్లతో నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్, సమీకృత కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం 54.3 కోట్ల రూపాయలతో ఐదు వేల ఎకరాల ఆయకట్టు సాగునీటి అవసరాల నిమిత్తం రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటిపారుదల శాఖ కు 600 గజాల స్థలంలో 4 అంతస్తుల భవనంను ఏర్పాటు చేసుకోబోతున్నట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలో రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల ఆయకట్టు భూమికి ఈ శాఖ కార్యాలయం ద్వారా సేవలు అందించనున్నట్లు తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నాటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఉత్తం ఎత్తిపోతల పథకాన్ని నాడు ప్రారంభించగా, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఉత్తం ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ పూర్తిగా దెబ్బతినడంతో నీటిమట్టాన్ని అంచనా వేసి ఎక్కువ ఎత్తులో నూతన టెక్నాలజీతో 54 కోట్ల రూపాయల వ్యయంతో రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులకు ప్రారంభించుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా ఐదు వేల ఎకరాల ఆయకట్టు కు సాగునీరు అందిస్తుందని తెలిపారు. కోదాడ నియోజకవర్గ పరిధిలో ఆనంత గిరి మండలంలో గొండ్రెల, కొత్తగూడెం, శాంతినగర్, లక్కవరం కొత్తగూడెం తండా గ్రామాల పరిధిలో 3219 ఎకరాలకు, కోదాడ మండల పరిధిలో చిమ్మిర్యాల, నల్లబండగూడెం తమ్మరబండపాలెం పరిధిలోని 1781 ఎకరాలకు సాగునీరు అందిస్తుందని తెలిపారు. 2138 రైతు కుటుంబాలకు సాగునీరు ద్వారా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ చేయూతను అందించనున్నట్లు తెలిపారు. ఈ స్కీం నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. కోదాడకు జవహర్లాల్ నవోదయ పాఠశాల ఈ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, సీబీఎస్ఈ సిలబస్ తో ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉచిత హాస్టల్ వసతి తో కూడిన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా ఎస్పీ కే నరసింహ, ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, టి పి సి సి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ మినారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ,మున్సిపల్ కమిషనర్ రమాదేవి, అధికారులు, సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యాదాద్రి జిల్లాలో తుది ఓటరు జాబితాలు విడుదల

**(మొదటి పేజీ తరువాయి..)**

అందులో 10501 మంది పురుషులఓటర్లు, 11035 మంది స్త్రీ ఓటర్లు నమోదయి ఉన్నారు.ఇందులో ఒకరు ఇతరులుగా నమోదయ్యారు. ఆత్మకూరు మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 192 వార్డులు ఉన్నాయి. ఈ మండలంలో 25533 మంది ఓటర్లు ఉండగా అందులో 12,890 మంది పురుషుల ఓటర్లు, 12643 స్త్రీ ఓటర్లు నమోదై ఉన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలో 21 గ్రామపంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 192 వార్డులు ఉన్నాయి. ఈ మండల పరిధిలో 27,497 మంది ఓటర్లు ఉండగా అందులో 13,733 మంది పురుషుల ఓటర్లు ఉండగా 13,764 మంది మహిళా ఓటర్లు నమోదయ్యారు. భువనగిరి మండలంలో 34 గ్రామపంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 294 వార్డులు ఉన్నాయి. ఈ మండలంలో 39654 మంది ఓటర్లు ఉండగా అందులో 19592 మంది పురుషుల ఓటర్లు, 20062 మంది స్త్రీ ఓటర్లు నమోదయి ఉన్నారు. బీబీనగర్ మండలంలో 34 గ్రామపంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 284 వార్డులు ఉన్నాయి. ఈ మండల పరిధిలో 42 876 మంది ఓటర్లు ఉండగా అందులో 21 299 మంది పురుషుల ఓటర్లు, 21 577 మంది స్త్రీ ఓటర్లు నమోదయి ఉన్నారు. బొమ్మలరామారం మండలంలో 35 గ్రామపంచాయతీలు ఉండగా 284 వార్డులు నమోదు అయ్యాయి. ఈ మండలంలో 29503 మంది ఓటర్లు ఉండగా అందులో 14631 మంది పురుషులు, 14,871 మంది స్త్రీ ఓటర్లు నమోదయ్యారు.ఇందులో ఒకరు ఇతరులు ఉన్నారు .చౌటుప్పల్ మండలంలో 26 గ్రామపంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 236 వార్డులు నమోదు అయ్యాయి. ఈ మండలంలో 38,501 ఓటర్లు ఉండగా అందులో 19096 మంది పురుషుల ఓటర్లు, 19405 మంది స్త్రీ ఓటర్లు నమోదు అయ్యారు .గుండాల మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 182 వార్డులు నమోదయి ఉన్నాయి. ఈ మండల పరిధిలో 26069 మంది ఓటర్లు ఉండగా ఇందులో 13152 మంది పురుషులు ఉండగా 12917మంది స్త్రీ ఓటర్లు నమోదు అయ్యారు .మోటకొండూరు మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా 170 వార్డులు నమోదు అయ్యాయి. ఈ మండలంలో 21103 మంది ఓటర్లు ఉండగా ఇందులో 10,495 మంది పురుషుల ఓటర్లు ,10608 మంది స్త్రీ ఓటర్లు నమోదు అయ్యారు .మోత్కూరు మండలంలో 10 గ్రామ పంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 88 వార్డులు నమోదయ్యాయి. ఈ మండల పరిధిలో 13215 మంది ఓటర్లు ఉండగా అందులో 65 28 మంది పురుషుల ఓటర్లు, 6687 మంది స్త్రీ ఓటర్లు నమోదయ్యారు. సంస్థ నారాయణపురం మండలంలో 31 గ్రామపంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 260 వార్డులు నమోదు అయ్యాయి .ఈ మండలంలో 40113 మంది ఓటర్లు ఉండగా అందులో 20151మంది పురుషుల ఓటర్లు, 19962 మంది స్త్రీ ఓటర్లు నమోదు అయ్యారు .రాజాపేట మండలంలో 23 గ్రామపంచాయతీ ఉండగా వాటి పరిధిలో 206 వార్డులు నమోదు అయ్యాయి. ఈ మండల పరిధిలో 30236 మంది ఓటర్లు ఉండగా అందులో 14,972 మంది పురుషుల ఓటర్లు ,15264 మంది స్త్రీ ఓటర్లు నమోదు అయ్యారు .రామన్నపేట మండలం పరిధిలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 232 వార్డులు నమోదు అయ్యాయి. ఈ మండలంలో 45 వేల 358మంది ఓటర్లు ఉండగా ఇందులో 22,684 మంది పురుషుల ఓటర్లు, 22,674 మంది స్త్రీ ఓటర్లు నమోదు అయ్యారు .తురకపల్లి మండలంలో 33 గ్రామ పంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 266 వార్డులు నమోదు అయ్యాయి. ఈ మండల పరిధిలో 27,977 మంది ఓటర్లు ఉండగా అందులో 13846 మంది పురుషుల ఓటర్లు, 14131 మంది స్త్రీ ఓటర్లు నమోదు అయ్యారు. వలిగొండ మండలంలో 37 గ్రామపంచాయతీలో ఉండగా వాటి పరిధిలో 330 వార్డులు నమోదు అయ్యాయి .ఈ మండల పరిధిలో 52,431 మంది ఓటర్లు ఉండగా అందులో 26030 మంది ఓటర్లు పురుషులు నమోదు కాగా 26,401 స్త్రీ ఓటర్లు నమోదు అయ్యారు .యాదగిరిగుట్ట మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 198 వార్డులు నమోదు అయ్యాయి .ఈ మండల పరిధిలో 27,615 మంది ఓటర్లు ఉండగా అందులో 13,657 మంది పురుషులు, 13958 మంది స్త్రీ ఓటర్లు నమోదు అయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

**పంచాయతీ రాజ్ ఎన్నికల హడావిడి...**

జిల్లాలోని 427 గ్రామ పంచాయతీల పరిధిలో 3704 వార్డులకుఎన్నికలుజరగనున్నాయి. ఎన్నికల షెడ్యూల్ వెలువడకముందే అధికారులు సమగ్రఏర్పాట్లలోనిమగ్నమయ్యారు. గ్రామ స్థాయిలో పోలింగ్ కేంద్రాల గుర్తింపు, సిబ్బంది నియామకం, భద్రతా బలగాల మోహరింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

**మహిళా ఓటర్ల ఆధిక్య..**

3,084 మంది మహిళలు పురుషుల కంటే ఎక్కువగా ఉండటం, మహిళల రాజకీయ చైతన్యాన్ని ప్రతిబింబిస్తోంది.

**యువ ఓటర్ల సంఖ్య...**

ఈసారి 1829 ఏళ్ల మధ్య వయస్సు గల ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగినట్టు అధికారులు వెల్లడించారు. ఇది ఎన్నికల్లో కొత్త సమీకరణాలను సృష్టించనుంది.

**బలహీన వర్గాల ఓటు ప్రభావం..**

ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన ఓటర్ల సంఖ్య కూడా గణనీయంగా ఉండటం, అభ్యర్థుల ప్రణాళికల్లో కీలక పాత్ర పోషించనుంది.

## వినాయక నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని వల్లభ రావు చెరువులో నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి పరిశీలించారు. ఈనెల 5న గణేష్ నిమజ్జనం జరగనున్న దృష్ట్యా వల్లభ రావు చెరువుతోపాటు, హాలియా సమీపంలోని 14 వ మైలురాయి వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి క్రేన్ల ఏర్పాటు, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, అవసరమైనంత వెలుతురు ఉండేలా లైటింగ్,తాగు నీరు,బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్, ఆర్ డి ఓ వైఅశోక్ రెడ్డి, డి ఎస్ పి శివరాం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాన్ని అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలి

**మండలంలో ఇందిరమ్మ ఇండ్లు వేగవంతంగా పూర్తి అవుతున్నాయి**

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**రామన్నపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నిర్మాణాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం వారు మండల కేంద్రంలోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి మాట్లాడారు. వర్షాభావ పరిస్థితుల్లో వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నందున ఇసుక రవాణా ఆలస్యమైనా, ఇసుక వ్యాపారులతో తాము మాట్లాడి త్వరగా లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఇటుక వ్యాపారులతో కూడా మాట్లాడి త్వరితగతిన లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశించినట్టు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఎప్పటికప్పుడు వస్తున్నాయని, అలాగే మహిళా సంఘాల్లో ఉన్న వారికి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్లు, వాటిని కూడా లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు క్రీడా పరికరాలైన క్యారం బోర్డ్, చెస్ బోర్డు, వాలీబాల్ తదితర వస్తువులను కలెక్టర్ అందించారు. వారి వెంట తహసిల్దార్ లాల్ బహుదూర్ ఉన్నారు.

# నందికొండలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

## ఘన నివాళులర్పించిన వైయస్సార్ అభిమానులు



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 2** నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత డా వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన అభిమానులు ఘన నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేసి అభివృద్ధి పథకాలకు నాంది పలికిన వైయస్సార్ ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోతారని, రైతులకు అండగా ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని, ఆయన అందించిన పథకాలు రైతులకు అండగా ఉచిత విద్యుత్, పంటల రుణమాఫీ, జలయజ్ఞం ద్వారా నీటిపారుదల అభివృద్ధి, ఫీజు రీయంబర్స్మెంట్, వైద్యం, ఆరోగ్యశ్రీ 108 అంబులెన్స్ లు, మహిళా సంక్షేమ పథకాలు, పరిశ్రమల అభివృద్ధికి పునాది తో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొమ్ము పుల్లారావు, ఎర్రబోయిన సురేష్, విజయ్, బద్రి,రమావత్ బాలాజీ నాయక్, పిల్లి పాక రమణ, శివ నాయక్, ఎర్రబోయిన రాజు, సపావత్ కార్తీక్, రాయపూడి విజయ్, సత్యాల వెంకటేష్, కారంపూడి శివ తదితరులు పాల్గొన్నారు.

# పాలు పట్టే కార్మికులకు వడ్డీ లేని రుణాలు అందించాలి:



**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 2:** పాలు పట్టే కార్మికులకు ప్రభుత్వం బ్యాంకుల నుండి వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించి గుర్తింపు కార్డులు అందించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం హాలియాలో స్థానిక మార్కెట్ యార్డులో మిల్క్ సెంటర్ మరియు పాలపట్టే కార్మికుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేకువ జామనే రైతుల వద్ద నుండి పాలను సేకరించి పల్లెల్లో పట్టణాలలో ప్రజలకు అందరికీ ఇంటింటికి పాలనందిస్తు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తున్న పాల కార్మికులకు లీటర్ కి ఐదు రూపాయల బోనస్ ధర ప్రభుత్వం అందించాలని పాడి పరిశ్రమ రక్షించే విధంగా పాల రైతులకు గేదెకు నెలకు క్వింటా ఉచిత దాన అందించాలని, కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని, ప్రతి కార్మికునికి ప్రమాద బీమా 20 లక్షల రూపాయలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మానుపాటి విజయ్, కేతావత్ వెంకటేశ్వర్లు, శీలం లింగయ్య, ఎర్ర బోయిన వెంకటేశ్వర్లు, ఈశ్వర్, శ్రీనివాస్, మల్లయ్య, యశ్వంత్, సూరిబాబు, కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో యూరియా అందించి పంట పొలాలను రక్షించాలి

**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 2**




ఈరోజు నకిరేకల్ చీమల గడ్డ ప్రాంతంలో ఉన్న కోఆపరేటివ్ బ్యాంకు దగ్గర రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తిప్పర్తి నకిరేకల్ రహదారి పైన రాస్తా రోకో నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి జిల్లా సిపిఎం పార్టీ కార్య దర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పాల్గొని ఈ విధంగా మాట్లాడినారు రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి నశించాలని రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని యూరియా దొరకక రైతులు డీలర్ల వద్ద మరియు సహకార సంఘాల వద్ద రాత్రి మూడు గంటలకే క్యూలైన్లు కట్టడం జరుగుతుంది, లైన్లో పాస్ పుస్తకాలు ఓపిక లేక రైతులు చెప్పులు ఉంచుతున్నారు, అయినా కూడా అరకొరగా యూరియా రావడం వలన రైతులకు అందరికీ అందక నిరాశ చెంది చాలా ఇబ్బందులకుగురవుతున్నారు, ఒక్కొక్క రైతుకు ఐదు నుండి పది బస్తాలు యూరియా అవసరాలు ఉన్నాయి ఒకటి రెండు ఇస్తున్నారు అధికారులు మాత్రం ఖరీఫ్ సీజన్ కు సరిపడ యూరియా అందుబాటులో ఉంచుతున్నాము అని అంటున్నారు, కానీ ఫెర్టిలైజర్స్ వ్యాపారులు రైతులకు నువ్వు పురుగు మందులు తీసుకుంటేనే యూరియా బస్తాలు ఇస్తామని లింకులు పెడుతున్నారు, అది కూడా వారికి నచ్చిన వారికి ఇస్తున్నారు వచ్చిన స్టాక్ అయిపోయిందని రైతు సోదరులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు, కాబట్టి ప్రభుత్వ అధికారులు ప్రభుత్వము రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, మండల కమిటీ సభ్యులు ఆకుల భాస్కర్,చెన్న బోయిన నాగమణి, ఒంటెపాక కృష్ణ, పాలడుగు పరమేష్ కొప్పుల అంజయ్య,జిల్లా ఉపేందర్,షాబాద్ బిక్షం రెడ్డి, పన్నాల శశికళ, గాధగోని అంజయ్య, రామచంద్రయ్య, భూపతి వెంకన్న, పరమప్ప తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది వెంకటయ్య మృతికి టిపిసిసి నేత దైద రవీందర్ సంతాపం

**కట్టంగూర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త,**



మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దోనిబావికి చెందిన పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండలపార్టీ నాయకులు పెద్ది బాలనరసింహా గౌడ్, పెద్ది రవి గౌడ్ ల తండ్రి పెద్ది వెంకటయ్యగౌడ్ మృతిచెందగా మంగళవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంకటయ్య గౌడ్ మృత దేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయనవెంట మాజీ ఎంపిటిసి వల్లపు శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ దుర్గయ్య గౌడ్, మాజీసర్పంచ్ జింజరాల వెంకన్న, మాజీ ఎంపిటిసి తాటి శ్రీను, యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు వర్రె లింగయ్య, గాదగోని రవి, వడ్డే సంజీవరెడ్డి, రవీందర్ రెడ్డి, పుట్ట యాదగిరి, లింగయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల తుది జాబితా విడుదల

**కట్టంగూర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త,**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీల ఓటర్ల ముసాయిదా జాబితా పై అఖిలపక్ష సమావేశాలు నిర్వహించి అభ్యంతరాలను సరిచేసి తుది ఓటర్ల జాబితాను ప్రచురించినట్లు కట్టంగూర్ ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు తెలిపారు. మంగళవారం ఈ మేరకు తుది జాబితాను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విడుదల చేస్తూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలోని అన్ని వార్డుల పోలింగ్ స్టేషన్ల యొక్క ఓటర్ల తుది జాబితాలను ప్రచురించి ఆయా గ్రామ పంచాయతీలలో ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఫైనల్ ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితా కార్యాలయ నోటీసు బోర్డు పై పబ్లిష్ చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 37362, పురుషులు 18565, స్త్రీలు 18797, మొత్తం పోలింగ్ స్టేషన్లు 206 ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, సీనియర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్ పాల్గొన్నారు.




## నేరాలు-దారుణాలు

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి.

**తిరుమలగిరి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త.** నాగారం మండలం మాచిరెడ్డి పల్లె గ్రామ చెందిన వడ్డే కృష్ణ (25 ) యూరియా కోసం తిరుమలగిరి కొచ్చి వెళ్తున్న సమయంలో రాత్రి సమయంలో నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో సూర్యాపేట రోడ్డు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ముందు గుర్తుతెలియని వాహనము ఢీకొనడంతో బలమైన గాయం అయిందని తిరుమలగిరి ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆ సమయంలో ఎవరు గమనించకపోవడంతో వ్యక్తి బలమైన గాయాలు కలగడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుందని. అతనిని ఏరియాస్పత్రికి తరలించిన తర్వాత మృతుని ఆచూకీ తెలిసిందని ఆయన తెలిపారు. ఇట్టి విషయము మరియు మృతుని ఫోటో వాట్సాప్ లో రావడంతో మృతుని తల్లి గుర్తుపట్టినది. మృతుని తల్లి పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన చెప్పారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

**హుజూర్‌నగర్ క్రైమ్,సెప్టెంబర్2,ప్రభాతవార్త:** తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన సూర్యాపేట జిల్లా హుజూరం నగర్ పట్టణం లో మంగళ వారం చోటు చేసు కుంది .ఎస్ఐ మోహన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం పట్టణం లోని చైతన్య



కాలనీలోని ఏ వి ఎన్ టవర్స్ సమీపంలో నివసించే గాయం వీరభద్రారెడ్డి తమ సమీప బంధువు చనిపోవడంతో గత నెల 19 న కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి హైదరాబాద్ కు వెళ్లారు.ప్రతీ రోజులాగే ఇంటివసారా శుభ్రం చేయటానికి పని మనిషి ఉదయం ఇంటికి వచ్చింది.వసారా శుభ్రం చేస్తుండగా ఇంటి వంటగది తలుపు పగలకొట్టి ఉండటం గమనించి ఇంటి యాజమాని వీరభద్రారెడ్డి కి సమాచారం ఇచ్చింది.వెంటనే అక్కడి నుంచి హుజూర్‌నగర్ కు చేరుకుని ఇంట్లోకి వెళ్ళి పరిశీలించగా బెడ్‌రూమ్ లో ఉన్న బీరువాతో పాటు అందులో ఉన్న స్ట్రాంగ్‌లాకర్ కూడా పగలకొట్టి ఉంది.అందులో ఉండాల్సి న వస్తువులన్ని చిందరవందరగా బెడ్ మీద వేసి ఉన్నాయి. దీంతో ఇంట్లో చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని క్లూస్ టీం ను రప్పించారు.కోదాడ డిఎస్పీ శ్రీధర్‌రెడ్డి ,హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు చోరీ జరిగిన ఇంటిని,కాలనీలోని సిసి కెమేరాలు పరిశీలించారు.లాకర్ లోని డైమండ్ పొదిగిన గోల్డ్ చకర్ నక్లిస్,డైమండ్ పొదిగిన బంగారు వడ్డానం,డైమండ్ పొదిగిన బంగారు జూకాలు,బంగారుచెవ్వ బుట్టలు , దిద్దులు , మరికొన్ని ఆభరణాలను గుర్తు తెలియని దొంగలు దొంగ లించినారని బాదితుడు వీరభద్రారెడ్డి ఫిర్యాదు మేరకు డిఎస్పీ శ్రీధర్‌రెడ్డి ఆద్వర్యంలో సిఐ .జి చరమంద రాజు దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ బి.మోహన్‌బాబు తెలిపారు.

# మండల గ్రామపంచాయతీ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**పెద్దవూర సెప్టెంబర్ 2 ప్రభాత వార్త**

పెద్దవూర మండల గ్రామపంచాయతీ కార్మిక మహా సభ మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశనికి ముఖ్య అతిధిగా సీఐటీయూ జిల్లా నాయ కులు బషీర్ హాజరయ్యారు. ఆయన అధ్యక్షతన మండల కమిటీ ఎన్ను కోన్నారు. మండల అధ్యక్షులుగా కె. మంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్, సహాయక కార్యదర్శివి. వెంకటయ్య, ఉపాధ్యక్షులు ఆర్.శ్రీనివాస్ నాయక్, .సైదులు, సమాచార సహాయకులు ఆర్..కృష్ణ, కార్య నిర్వా హకులు కె నాగరాజుకమిటీ సభ్యులు పిట్టల అంజయ్య నాగరాజు, మల్లయ్య, రాజు, యేసు, చెన్న రెడ్డి, అంజి, రాజు, రమణ, తులసి, యాదమ్మ, సైదమ్మ తదితరులున్నారు.

# నూతన తహసిల్దారుగా శాంతి లాల్

**పెద్దవూర, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

పెద్దవూర మండలంలో తహాశీల్దార్ గా పని చేస్తున్న వై. రఘు అనుముల మండలా నికి నాయిబ్ తహాశీల్దార్ వెళ్లారు. అనుముల మండలంలో తహాశీల్దార్ గా పని చేస్తున్న బి.శాంతిలాల్ ని తహాశీల్దార్ గా పెద్దవూర మండలానికి డిప్యుటేషన్ ద్వారా బదిలీ చేశారు. బి.శాంతిలాల్ తహ శీల్దార్ గా నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# రైతులకు నష్టం చెసే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి**
**ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగల అరెస్ట్**
**కోదాడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**



రైతులకు నష్టం చేసే చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు మునగాల లో రైతులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ల నుండి కాపరువైరును దొంగలిస్తున్న ఉంటాను అరెస్టు చేసిన నేపథ్యంలో మంగళవారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం మార్చి నెల, మే నెలల లో మునగాల గ్రామ పరిధిలో నాగార్జున సాగర్ కెనాల్ పై లిఫ్టుల కోసం అమర్చిన విద్యుత్ ట్రాన్స్ఫామర్ ల నుండి కాపర్ వైర్ దొంగతనం చేయడం జరిగిందని సంబంధిత అధికారులకు రైతులు ఫిర్యాదు చేయగా మునగాల స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రైతులకు నష్టం జరగకుండా ఉండాలనీ, నిందితులను అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు నిరంతరం ఎన్ఎస్పీ కెనాల్ పై పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ స్థానిక ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. కేసు దర్యాప్తులో ఉండగా మంగళవారం ఉదయం విశ్వసనీయ సమాచార మేరకు బరాఖతగూడెం వద్ద నాగార్జునసాగర్ కెనాల్ పై అనుమానాస్పదంగా వ్యక్తులు ఉన్నారని సమాచారం రాగా మునగాల ఎస్సై తన టీం తో కలిసి వెళ్లి అక్కడ అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు పట్టణానికి చెందిన పాలకుర్తి వెంకటరామయ్య , గుంటకళ్ళ కాజేశ్వరరావు , బోయపాటి అశోక్ కుమార్, దేవరకొండ ఇషాంక్ లను అదుపులోకి తీసుకోగా బలిగా శ్రీకాంత్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. మునగాల, నడిగూడెం మండలాల పరిధిలో ఎన్ఎస్పీ కెనాల్ పై ట్రాన్స్ఫార్మర్లలో కాపర్ వైర్ దొంగతనం చేసినట్లు నిందితులు అంగీకరించినట్లు ఆయన తెలిపారు. వీరి నుండి 2 లక్షల 50 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నిందితుడు వెంకటరామయ్య గతంలో కాపర్ వైర్ దొంగతనాలు చేసిన కేసులో నిందితుడిగా ఉన్నాడు. దొంగతనం చేసిన కాపర్ వైర్ ను ఒంగోలు, నెల్లూరు ,తిరుపతి ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తులకు, ఫ్యాక్టరీ ఏజెంట్లకు కిలో రూ.400 చొప్పున అమ్ముతున్నట్లు ఒప్పుకున్నారన్నారు. నిందితులు అందరూ స్నేహితులు. అంతా చెడు తిరుగుళ్ళు, దుర్వ్యసనాలు కు బానిస అయినారు, వీరందరికీ నేర చరిత్ర ఉన్నది. వీరంతా సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశ్యంతో పాలపర్తి వెంకట్రామయ్య కి గతం లో కాపర్ వైర్ లు దొంగతనం చేసి అమ్ముకునే చరిత్ర ఉన్న నేపథ్యంలో వీరంతా కలసి ఒంగోల్ సిటి నందు సెల్ఫ్ డ్రైవ్ పేరుతో గుర్తు తెలియని కార్ లను కిరాయికి తీసుకుని వచ్చి ఇక్కడ దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల నుండి అర్ధరాత్రి వేళ ట్రాన్స్ఫార్మర్ టాప్ పైకి లేపి దానిలో గల కాపర్ వైర్ ను దొంగతనం చేసి ఒంగోల్, నెల్లూర్ మరియు తిరుపతి ఏరియాల యొక్క ఫ్యాక్టరీ లకు సంభందించిన గుర్తు తెలియని ఏజెంట్ కు కిలో ఒక్కింటికి రూ. 400/ చొప్పున అమ్ముకుంటూ వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తూ రైతుల లిఫ్ట్ లు డ్యామేజీ చేయటంతో పాటు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఆస్తులకు నష్టం కలిగించారు. వీరంతా కలసి మొత్తం సుమారు 5 క్వింటళ్ల కాపర్ వైర్ ను దొంగతనం చేసినారు. వీరి అరెస్ట్ లో కీలకంగా వ్యవహరించిన మగాల సిఐ రామకృష్ణారెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఎస్సై ప్రవీణ్ కుమార్, ఐడి పార్టీ సిబ్బంది రామారావు, కొండలు, సూర్యాపేట సిసిఎస్ ఎస్ఐ హరికృష్ణ, యాదవేందర్ రెడ్డి, సిబ్బంది మల్లేశ్, శివ, ఆనంద్, శ్రీను లను డి.ఎస్.పి ఈ సందర్భంగా అభినందించినారు.

## రెండు నియోజకవర్గాలను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలపడమే లక్ష్యం : మంత్రి ఉత్తం

**చిలుకూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**
కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలను దేశంలోనే నెంబర్ వన్ లేదా నెంబర్ టు స్థానాలలో నిలపడమే తన లక్ష్యమని నీటి పారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమద ఉత్తం కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.మండల పరిధి లోని సీతారాంపురం గ్రామ గోదాం దగ్గర లో రూ 10 కోట్లతో యంగ్ ఇండియా ప్రెసిడెంట్ స్కూల్ కాంప్లెక్స్ స్థలం వరకు అప్రోచ్ భేటీ డబుల్ లైన్ రోడ్డుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ 250 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు.బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పిల్లలకు



నాణ్యమైన విద్యనందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం అందించేందుకు జవహర్‌నవోదయ ప్రారంభించడం జరిగిందన్నారు. రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టరు కు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా



కలెక్టర్ తేజస్ నందలాల్‌పవర్,నరసింహ,ఆర్డీవో సూర్యనారాయణ,జిల్లా గ్రంధాలయ శాఖ చైర్మన్ రామారావు,ఆర్‌ఎంబి ఈ సీతారామయ్య తహసిల్దార్ ధ్రువకుమార్.ఎంపీడీవో గిరిబాబు. నాయకులు బొలిశెట్టి నాగేంద్రబాబు బండ్ల కోటయ్య. ఎడవల్లి పుల్లారావు. కి త వెంకటేశ్వర్లు. పింగ్రాతి హనుమంతరావు బజ్జూరి వెంకటరెడ్డి. వనపర్తి రామారావు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి

**నడిగూడెం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**
పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ



డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి వెంకట రెడ్డిలు అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో మండలపార్టీ ఆధ్వర్యంలో దివం గత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయన ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి అన్నారు. ఎంతమంది పేదలకు ప్రయోజనం కలిగిందన్నారు.అదేవిధంగా మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దున్నా శ్రీనివాస్,గడ్డం మల్లేష్ యాదవ్,బాణాల నాగరాజు,పాతకోట్ల నాగేశ్వరరావు, పసుపులేటి వినయ్‌వర్ధన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయనేత డాక్టర్ వైయస్ ఆర్

**కోదాడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**



జనహృదయనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావులు అన్నారు. మంగళవారం వైయస్సార్ వర్ధంతి సందర్భం గా పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎర్నేని బాబు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ధన మూర్తి, కాంపాటి శ్రీను, పిడతల శ్రీను,గంధం యాదగిరి, కట్టే బోయిన శ్రీను, సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, గుండెల సూర్యనారాయణ, పాలూరి సత్యనారాయణ, నెమ్మది దేవమణి, సైదా నాయక్, వీరారెడ్డి, బాగ్దాద్, భాజాన్, అలీ భాయ్, జనార్ధన్, ఖాజా గౌడ్, గంధం పాండు, సైదిబాబు, ఖలీల్, మునీర్, దావల్,ముస్తఫా, శోభన్, తదితరులు పాల్గొన్నారు.




## రూ.॥ వేలు ఆర్థిక సహాయం

**నడిగూడెం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**



మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి నరసయ్య ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందారు.జి ఎన్ సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు మంగళవారం ఫౌండేషన్ చైర్మన్ గుండు వెంకట్ గౌడ్ రూ.11 వేలు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. పిల్లల చదువుకు సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంచార్జ్ నందిగామ రామారావు సభ్యులు గుండు సీతారాములు పోలంపల్లి వెంకటేశ్వర్లు (ట్రైలర్) జడ గోపి,సుధాకర్ గ్రామస్తులు పగడాల ప్రభాకర్‌రెడ్డి, మొలుగూరి సైదులు, మొలుగూరి చిన్న సైదులు,గుండు రామచంద్రు, కలకొండ వెంకన్న,నెమ్మాది మదర్,కంపాటి ప్రతాప్,కనకం శ్రీను,కత్తి వీరయ్య,శ్రీను,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదవాలి

**కోదాడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**



విద్యార్థులు పదవతరగతి వార్షిక పరీక్షలకు పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆకాక్షించారు.మంగళవారం మున్సిపల్ పరిధిలోని కొమరబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి లో జరుగుతున్న ఫిజిక్స్ సబ్జెక్టు నోట్ బుక్ లను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలకు రైటింగ్ బాగా ప్రాక్టీస్ చేస్తేనే మంచి మార్కులు వస్తాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకొని, చుదువు కుంటే కలిగే ప్రయోజనాలను తెలియజేసి ప్రోత్సాహించారు. అనంతరం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల లో జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలను సందర్శించి చదువు తో పాటు క్రీడలపై శ్రద్ద పెట్టాలని విద్యార్థులను ప్రోత్సాహించారు.పట్టణంలో వంద పడకల హాస్పిటల్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పనులు వేగవంతంగా జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమాలలోఆర్డీఓ సూర్యనారాయణ,తహసీల్దార్ వాజీద్ అలీ,మున్సిపల్ కమిషనర్ రమాదేవి,ఎం ఈ ఒ సలీం షరీఫ్,హాస్పిటల్ సూపరిటీడెంట్ ప్రవీణ్, ప్రధాన ఉపాధ్యాయులు గోవింద్, మార్కండేయ, ఉపాధ్యాయులు శేషగిరిరావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినియోగంలోకి గోపాలమిత్ర భవనం

**నడిగూడెం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**
మండలంలోని కరివిరాల గ్రామంలో గోపాలమిత్ర భవనం చుట్టూ కంపచెట్లు పెరిగి అద్వాన్నంగా తయారైంది. భవనం లోపలికి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరుబాట సర్వే చేపట్టారు. గోపాలమిత్ర భవనాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన అధికారులు వెంటనే కంపచెట్లను తొలగించి భవన పరిసరాలను శుభ్రం చేశారు. భవన వినియోగంలోకి వచ్చేలా పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది చర్యలు తీసుకున్నారు. తాము నిర్వహించిన పోరుబాటకు స్పందన వచ్చి అధికారులు యుద్ధ ప్రాతిపదికపై భవనాన్ని వినియోగంలోకి తెచ్చేలా చూశారని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, ఎస్కే మస్తాన్, కేశగాని భద్రయ్య అన్నారు.

## ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుంది





*చింతలపాలెం (ప్రభాత వార్త) సెప్టెంబర్ 2:*

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో 4 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశములో మంత్రి మాట్లాడుతూ నూతనంగా మారు మూల మండలంలో బాలికల కొరకు కేజీవిబి పాఠశాల నిర్మించుకొని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పాఠశాల ఎస్ఓ బాలికల సౌకర్యార్థం పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్, గ్రిల్స్, ఇంకా మౌలిక వసతులు కావాలని అడగడంతో వెంటనే మంత్రి ఉత్తమ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్ తో చరవణి ద్వారా మాట్లాడారు. ఎమ్మెల్యే నిధుల నుండి పాఠశాలకు కావలసిన నిధులను వెంటనే మంజూరు చేయాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని వేల కోట్ల రూపాయలతో హుజూర్నగర్ నియోజకవర్గంలో ఐటిఐ కళాశాల, గవర్నమెంట్ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, కోదాడలో జవహర్ నవోదయ కళాశాల వంటివి మంజూరి చేయించి నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా చింతలపాలెం మండలంలో ఎత్తిపోతల పథకాలు ప్రారంభించి, పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రతి ఎకరానికి నీరు అందించడం లక్ష్యమన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసానని మరొకసారి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ, డిఈఓ అశోక్, ఆర్డీవో శ్రీనివాసులు, ఈ ఈ బాల ప్రసాద్ , తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ రామచందర్ రావు, జీసిడిఓ పూలన్, మండల పార్టీ అధ్యక్షుడు కొండా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, సీతారెడ్డి, చొక్కా, సైదులు, పప్పుజన్, నారాయణ రెడ్డి, దాదాబుడ , నరసింహ మూర్తి శర్మ, హుసేన్, పాల్గొన్నారు.

### జిపి కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

*నాంపల్లి,2సెప్టెంబర్,ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ ఉద్యోగ,కార్మికులకు కాంగ్రెస్పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల సహాయ కార్యదర్శి నాంపల్లి నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో నాంపల్లి మండల ఎంపిడివో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.అనంతర ఎంపిడివో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్పార్టీ జిపి కార్మికులకు ఎన్నికలమందు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చి 19నెలలుగడుస్తునానన ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని విమర్శించారు.కార్మికులందరికీ కనీస వేతనం అమలు,మల్టీ పర్పస్ విధానం రద్దు,పర్మినెంట్ తదితర డిమాండ్లను అమలు చేస్తామని విస్మరించారని ,వేతనాలు కూడా సకాలంలో రావడంలేదని ఆవేధన వ్యక్తం చేశారు.పోరాడితేనే వేతనాలు వచ్చే పరిస్థితి వచ్చిందన్నారు.గతంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేసిన సందర్భంలో మద్దతు ఇచ్చిన కాంగ్రెస్పార్టీ తాము అధికారంలోకి వస్తే సమస్యలన్ని తీరుస్తామని చెప్పి నేడు పట్టించుకోవడంలేదని,సెలవులు ఇవ్వకుండా అధిక పనిగంటలతో స్పెషల్ ఆఫీసర్లు వేధిస్తున్నారని అన్నారు.సెలవులపేరుతో వేతనాల్లో కోతలు విధిస్తున్నారని బట్టలు,చెప్పులు, నూనెలు,పోస్టల్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని ఆదేశాలుఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సమస్యల పరిష్కారం భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకుసిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు గాదెపాక మరియమ్మ, మండల నాయకులు జమ్మికలాల్,ఎల్లయ్య, సులోచన, ఈరమ్మ,రాములమ్మ, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

*మఠంపల్లి. సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా మంగళవారం వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను వైఎస్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో వైయస్సార్ అభిమానులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు పేదలకు పండ్లు పంపిణీ చేసి పలువురు మాట్లాడుతూ వైయస్సార్ సేవలు మరువలేనివని పేదవారి కోసం ఆయన తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలు నేటికీ గుర్తుపెట్టుకున్నారని వైయస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ దూరి కిషోర్ రెడ్డి గాదె జయభారత్ రెడ్డి కర్నే వెంకటేశ్వర్లు పాశం వీరబాబు మీసాల మధుబాబు రాజశేఖర్ రెడ్డి చిన్నపరెడ్డి మరెడ్డి కర్నే వెంకన్న బాల్ రెడ్డి కొత్తపల్లి శౌరి మల్కా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఫైనల్ ఓటర్ల జాబితాలు ప్రదర్శన



*మేళ్లచెరువు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్ల కార్యక్రమాలలో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో, మేళ్లచెరువు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా, వేపలమాధవరం, వెల్లటూరు, హేమ్లతండా, జగ్గుతండ, కప్పలకుంటతండా, దుబ్బతండా, కందిబండ, నల్లబండగూడెం, మంగలికుంటతండా, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండా గ్రామ పంచాయితీల కార్యాలయాలలో ఫైనల్ ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో ఖాజ అజ్గర్అలీ,ఎంపివో కుడుముల జగదీష్కుమార్,మహ్మద్ అబ్దుల్ ఫరీద్,ఆకాశపు పవన్కు మార్,షేక్ మోసిన్,గురవారెడ్డి,ఉపేందర్,నాగేంద్రబాబు,రషీద్,రామకృష్ణ,సునిత,వెంకటేశ్వర్లు,శ్యాంకుమార్,దీప్తి,రాజశేఖర్రెడ్డి,మహ్మద్ అబ్దుల్ సుభానీ,గో పిశెట్టి చంద్రకళ,షేక్ ఇమ్రాన్ హాతీఫ్,షేక్ అబ్దుల్ రహమాన్,చక్రవర్తి, ఈశ్వరమ్మతోపాటు అన్ని గ్రామ పంచాయితీల సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఆశ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలి



*మేళ్లచెరువు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం జరిగిన మండలస్థాయి ఆశ వర్కర్ల సమావేశంలో మండల సిపిఎం కార్యదర్శి, సీఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు వట్టెపు సైదులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నెలకు కనీసవేతనం రూ.18 వేలు ఇవ్వా లని, ఇన్సూరెన్స్ సౌకర్యం, పెన్షన్ సౌకర్యం, ప్రమోషన్ సౌకర్యాలు కల్పించాలని, 6 నెలల పిఆర్సి వెంటనే చెల్లించాలని, ఆశ వర్కర్ల సమస్యలన్నీ ప రిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా అనేక సమస్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఆశ వర్కర్లకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో యశోద,రామేశ్వరి,చంద్రకళ,వెంకటనర్స మ్మ,నిర్మల,జ్యోతి,స్వరూప,పద్మ,గోవిందమ్మ,స్వప్న,సరోజిని,ధనమ్మ,లక్ష్మి,విజయకుమారి, శై లజతోపాటు అన్ని గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

### ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ్మ చెంచులక్ష్మి ్మ సమేత శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

### ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

*గరిడేపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :*

మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో గరిడేపల్లిలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. తన మార్కు రాజకీయాన్ని చూపిస్తున్న పవన్ కళ్యాణ్ త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీ బలోపేతం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చిరంజీవి పవన్ కళ్యాణ్ అభిమానులందరూ జనసేన పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. సామాజిక సేవల ద్వారా ప్రజల్లో గుర్తింపు పొంది జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఎస్ నరసింహ చారి

### జనం గుండెల్లో నిలిచిపోయిన నాయకుడు వైఎస్ఆర్



*హుజూర్నగర్టౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

పేద, బడుగు, బలహీనవర్గాలతో పాటు రైతు సంక్షేమానికి ఎన్నో అభివృద్ధి పథకాలను అమలు చేసి జనం గుండెల్లో నిలిచిపోయిన మహా నాయకుడు స్వర్గీయ మాజీ సిఎం డాక్టర్ వైఎస్.రాజశేఖర్రెడ్డి అని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగతవైఎస్ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురునాయకులు మాట్లాడుతూ పేద ప్రజల వైద్యం కోసం 108 అంబులెన్స్ సేవలు, ఆరోగ్యశ్రీ పథకంతోపాటు పేదవర్గాలకు, వికలాంగులకు, వృద్దులకు పింఛన్లు అందించిన ఘనత వైఎస్ఆర్దే అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అనేక అభివృద్ధి పథకాలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిన ఆదర్శప్రాయ నాయకుడు వైఎస్ఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్రావు, టిపిసిసి నాయకులు దొంగరి వె oకటేశ్వర్లు,డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు మన్సూర్ అలీ,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్గౌడ్,గల్లా వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు అజీజ్పాషా,జక్కుల మల్లయ్య,ముషం సత్యనారాయణ,బిక్కన్సాహెబ్,సమ్మెట సుబ్బరాజు,పాశం రామరాజు,సైదామేస్త్రి,వల్లపుదాసు కృష్ణ,కోడి ఉపేందర్,అమర్ నాధ్రెడ్డి,ఇట్టిమళ్ల బెంజిమన్,నందిగామ శ్రీను,తేజావత్ సైదులునాయక్, రామ్మూర్తి,మోదాల సైదులు,బొడ్డు గోవిందరావు,చిన్నం శ్రీనివాసరావు, కంకణాల పుల్లయ్య,కస్తాల దిల్ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను పరిష్కరించాలి

*హుజూర్నగర్టౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*



దేశానికి వ్యవసాయం చేస్తూ అన్నం పెడుతున్న రైతుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకొని పరిష్కరించాలని ఓయు జెఏసి నాయకుడుసోమగాని నరేందర్గౌడ్ అన్నారు. మంగళవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ అనేక కష్టనష్టాలకోర్చి ఎండలొచ్చినా, వానలొచ్చినా పంట కోసం కష్టపడుతున్న రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. రైతులు యూరియా కోసం ధర్నాలు,ఆందోళనలు చేసే పరిస్థితి ఏర్పడినా ప్రభుత్వాలకు చలనం లేకుండా పోయిందని అన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో ఎరువులు, విత్తనాలు అందించి ఆ దుకోవాలని ఆయన కోరారు.

### వైభవంగా నవరాత్రుల ఉత్సవములు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*






స్థానిక శ్రీవాసవి భవన్లో మంగళవారం గణపతిస్వామివారి నవరాత్రుల ఉత్స వముల 7వ రోజు కార్యక్రమాలలో భాగంగా అంగరంగ వైభవంగా అనేక పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. గోళ్ల సంగయ్య పద్మావతి, నకిరెకంటి శ్రీనివాసరావు ఉమామహేశ్వరి, మారం అమరప్రసాదరావు ధనలక్ష్మి పూజా పీటపై ఆశీనులు కాగా శ్రీగణపతి స్వామివారి, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి, సీతారాముల వారి, ఆంజనేయస్వామివారిఅష్టోత్తర శతనామార్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, పలు పూజా కార్యక్రమాలను దైవ పండితులు సుదర్శనం ప్రసాదాచార్యులు జరిపించా రు. మండలంలోని అన్ని దేవాలయాలలో, అన్ని గ్రామాలలో, పరిశ్రమ కాలనీలలో గణపతిస్వామివారి నవరాత్రుల ఉత్స వములు, అభిషేకములు, దైవ నామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణలు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్శర్మ,మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చె ట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్కుమారాచార్యులు భారీ సంఖ్యలో భక్తులుపాల్గొ న్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్ర..

### .ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ
### బిఆర్ఎస్ ధర్నా





చింతపల్లి,2సెప్టెంబర్,(ప్రభాతవార్త): కాంగ్రెస్‌పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టుపైన కుట్ర చేస్తున్నదని బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై సిబిఐ విచారణకు ఆదేశించడంపట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ మంగళవారం చింతపల్లి మండలపార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీశ్రేణులతో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్‌రెడ్డి కుట్ర అని అన్నారు. సిబిఐకి ప్రాజెక్టును అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసివేయడమేనని తెలిపారు. దీనివెనుక ఉన్నశక్తులు, వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది ఖచ్చితంగా కాంగ్రెస్, బిజెపిలు ఆడుతున్న నాటకమని, వాళ్లు చేస్తున్న కుట్రనే అని వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ సిబిఐకి ఇచ్చినా, ఏ ఏజెన్సీకి ఇచ్చినా భయపడేది లేదన్నారు. కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటామని అన్నారు. కాళేశ్వరంపై ఎలాంటి అవినీతి జరగలేదని తెలిపారు. కెసిఆర్‌పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానించినట్లునని, తెలంగాణ కోసం చావునోట్లో తలపెట్టి పోరాడిన కెసిఆర్‌పై కుట్రలుచేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. కమీషన్ నివేదికపై మాట్లాడేందుకు సమయం ఇవ్వకుండా ప్రభుత్వం గొంతునొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. రేవంత్‌రెడ్డికి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదు, తస్మాత్ జాగ్రత్త అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు వింజమూరి రవి, పార్టీ నాయకులు ఉజ్జయిని విద్యాసాగర్‌రావు, ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్, మహిళ విభాగం అధ్యక్షురాలు పున్రెడ్డి సుమతిరెడ్డి, బిఆర్ఎస్‌పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ఉజ్జయిని నర్సింహారావు, రైతువిభాగం అధ్యక్షుడు మర్రి రామారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమావత్ కొండల్ నాయక్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆరెకంటి మురళి, బిఆర్ఎస్ పార్టీ కార్మిక అధ్యక్షులు జిట్ట జగదీష్, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు రఘురాంరావు, సిమర్ల శ్రీనుయాదవ్, ఉలుపాల పురుషోత్తంరెడ్డి, తిరుమణి పాపయ్య, కాయితి బుచ్చిరెడ్డి, వందనపు ఆంజనేయులు, నల్ల శంకర్, తంగేళ్ల శ్రీనివాస్, జక్కుల వెంకటయ్య, నాదిరి శ్రీశైలం, దండేటికార్ ప్రసాద్, రమావత్ మాంత్యనాయక్, శివర్ల పర్వతాలు, దాసరి తిరుపతయ్య, శివర్ల రాములు, మర్రి శ్రీనివాసరావు, బాదేవల్లి నిరంజన్, గంటెల ఆంజనేయులు, ఉడుత శంకర్, ఆరెకంటి రాధాకృష్ణ, శంకర్‌నాయక్, ఆరెకంటి జంగయ్య, దాసరి ముత్తయ్య, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి




చింతపల్లి,2సెప్టెంబర్,(ప్రభాతవార్త): క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృఢత్వానికి దోహదపడతాయని చింతపల్లి మండల విద్యాధికారి నీరుడు అంజయ్య తెలిపారు. మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 69వ మండలస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలను జ్యోతిప్రజ్వలగావించి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించి, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరుతీసుకురావాలని అన్నారు. ఈ క్రీడాపోటీలకు బహుమతి ప్రధానం, విద్యార్థులకు, సిబ్బందికి భోజన వసతి కల్పించిన మాజీ కర్మాన్‌ఘట్ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ నల్ల రఘుమరెడ్డికి ఉపాధ్యాయుల, విద్యార్థుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఓటమి మరో గెలుపుకు నాందివలు కుతుందని, పోటీల్లో ఓడినవారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపేలక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. విద్యఅనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగు పరుస్తుందో, అదేవిధంగా క్రీడలుకూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణతగల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు. క్రీడల ప్రాముఖ్యత, శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణ, జట్టు భావన, విద్యార్థి జీవితంలో క్రీడలుకలిగించే విలువలగురించి ఆయన వివరించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, అందుకు తల్లిదండ్రులుకూడా సహకరించాలని కోరారు. క్రీడలు మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు స్నేహపూరిత వాతావరణంలో ఈ క్రీడలు విజయవంతంగా ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మునిసిని కృష్ణమ్మ, కెజిబివి ఎస్ఓ వాసవి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిడి, పిఈటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి



గట్టుప్పల్,2సెప్టెంబర్,(ప్రభాతవార్త): నామాపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ కె.రాములు హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నామాపురం గ్రామానికి చెందిన గుండెబోయిన సంధ్య, గుండెబోయిన మమత, వీరమల్ల మౌనికలకు ఒక్కొక్కరికీ రూ.లక్ష 116 విలువైన కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాథం మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, వాటిలో కళ్యాణ లక్ష్మి పథకం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కళ్యాణలక్ష్మి పథకంద్వారా పేదప్రజలకు మేలు జరుగుతుందని వారు ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సామల యాదయ్య, తెరటుపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గిరి సత్తయ్య, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు నామని బుచ్చయ్య, కంచుకట్ల సంపత్, రావుల రమేష్, జాజుల యాదయ్య, పగుళ్ల యాదయ్య, పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న గదిలో యూనాని వైద్యం...



మర్రిగూడ,2సెప్టెంబర్,(ప్రభాతవార్త): మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో ఉన్న శిథిలావస్థగదిలో యునాని వైద్యం నిర్వహిస్తున్నారనేతి ఇప్పటివరకు ప్రజలకు నమ్మశక్యం కాకుండా ఉంది. ఒకటికాదు, పదులు కాదు వందల సంవత్సరాల క్రితం నిర్మించబడిన నేడో, రేపో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న శిథిలావస్థగతిలో వైద్యులు వైద్య చేస్తున్నారు. ఆధునికత పెరిగినకొద్దీ శివన్నగూడెం గ్రామం అభివృద్ధిదిశలో మాత్రం ఆమడదూరంలో ఉన్నదని చెప్పకనే చెప్పవచ్చు. అక్కడికి వచ్చి వైద్యులు వైద్యం చేయాలంటే ప్రాణాలను అర చేతిలో పెట్టుకోవాల్సిందే... శివన్నగూడ గ్రామపం చాయతీ పరిధిలో ఇందుర్తి, కొట్టాల, అంతంపేట, నర్సిరెడ్డిగూడెం, వర్లగూడెం, సారంపేట, సరంపేట తండాల గ్రామాలనుండి చికిత్స పొందడానికి అవకాశాలు ఉన్న ఈ యునాని వైద్యశిభిరంలో శిధిలావస్తకు చేరుకుందని భయంతో అక్కడి ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళుతున్నారు. మునుగోడు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, ఆ గ్రామ సర్పంచులు, తదితర ప్రజావేదులు మారినప్పటికి ఈ శిథిలావస్థలోఉన్న భవనం నూతన భవనంగా మార్చేందుకు ముందుకు పోకపోవడం మరింత విడ్డూరంగా ఉంది. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి విన్నవించి నూతన భవనాన్నినిర్మించి, శివన్నగూడ సెక్టార్ ప్రజలకు వైద్యం అందజేసేవిధంగాసహాయ సహకారాలు అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.




## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి



చండూరు,2సెప్టెంబర్,(ప్రభాతవార్త): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని చండూరు మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రియతమనేత వైఎస్సార్ ఆశయాలను సాధించాలని, వారి సేవలను గుర్తు చేశారు. మునుగోడు శాసన సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో వారి ఆశయాలను సాధిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్, కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ కోఆర్డినేటర్ గంట సత్యం, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం, పన్నాల లింగయ్య, కారింగు రామ్మూర్తి, గండూరి జనార్థన్, బూతరాజు దశరథ, సంకోజు బ్రహ్మం, నల్ల కృష్ణయ్య, కర్నాటి శ్రీనివాస్, ఇరిగి రాజు, సంకోజు రవి, మారగోని శివ, మల్లేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన నాయకులు



చండూరు రూరల్,2సెప్టెంబర్,(ప్రభాతవార్త): మండలంలోగల గొల్లగూడెం గ్రామంలో ఇటీవల మృతిచెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బురకల నరసింహ కుటుంబాన్ని మంగళవారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు పరామార్శించి, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, పార్టీకి ఆయనలేనిలోటు తీర్చలేనిదని అన్నారు. నరసింహ కుటుంబానికి పార్టీ సహాయ సహకారాలు ఎల్లవేళ్లలా ఉంటాయని ∩ సాపిడి రాములు అన్నారు. వారికుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కోరిమి ఓంకారం, బంగారు గడ్డ ఎక్స్ ఎంపిటిసి పల్లె వెంకన్న, ఇరిగి రాజు, గొల్లగూడెం కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ఇటిక శ్రవణ్, మాజీ వార్డు మెంబర్ నరాముల వెంకన్న, మాజీ వార్డు మెంబర్‌లు బొడ్డు వెంకన్న, శివరాత్రి హనుమంతులతో పాటు, రామస్వామి, మరగోని యాలాద్రి, సత్యం, నారగోని కృష్ణయ్య, అశోక్, మహేష్, రవి, శ్రీను, సోషల్ మీడియా ఇన్చార్జ నరేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి..

చింతపల్లి,2సెప్టెంబర్,(ప్రభాతవార్త): త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ అన్నారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని ఎంపిటిసి, జెడ్పీటిసి అన్ని స్థానాలలో బిజెపి పోటీచేస్తుందని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు సంయుక్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. పార్టీకోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజలకు దగ్గరగాఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పార్టీలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసకురావాలని, బిజెపి చేసిన అభివృద్ధి సంక్షేమంపై ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు ఉన్నా, అక్రమంగా తొలగించిన ఓటర్లను గుర్తించి తమ దృష్టికి లేదా అధికారులదృష్టికి తీసుకురావాలని కార్యకర్తలకు సూచించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మర్రిగూడ,2సెప్టెంబర్,(ప్రభాతవార్త): శివన్నగూడెం గ్రామానికి చెందిన బల్లెం అబ్బయ్య కుమారుడు ప్రణీత్ (11) తలసేమియా వ్యాధితో హైదరాబాద్‌లో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మృతిచెందాడు. మృతుని కుటుంబానికి ఎన్నారై కుంభం శ్రీనివాస్‌రెడ్డి 20వేల రూపాయల ఆర్థిక సహాయం బిఆర్ఎస్ జిల్లా నాయకుడు, శివన్నగూడ మాజీ సర్పంచ్ చెరుకు లింగంగౌడ్‌ద్వారా మంగళవారం తక్షణం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివన్నగూడ తాజా మాజీ సర్పంచ్ సబిత యాదగిరిరెడ్డి, మాజీ ఎంపిటిసి లోడ యాదయ్య, గిరి యాదయ్య, కాలం శేఖర్‌రెడ్డి, పెరుమల చంద్రయ్య, వివిధ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

కస్తూరిబా పాఠశాల సందర్శన..
పోలింగ్ కేంద్రాలపై సమీక్ష..
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**డిండి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త,** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆసరా పెన్షన్ లాంటివి వస్తున్నప్పటికీ ఈ పథకానికి అర్హులని తెలిపారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద ఒకేసారి రూ.20వేల ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, గుండ్లపల్లి (డిండి) ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్లపై సమీక్షించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా మౌలిక వసతులు, ఓటర్లు, మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలు, ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై తహశీల్దార్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్ తో మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులన్నింటిని విచారణ చేసి త్వరితగతిన ఆర్డీవోకు పంపించాలని చెప్పారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి వంటగదిని,డైనింగ్, పరిసరాలను తరగతి గదులను తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిల తో ముఖాముఖి మాట్లాడుతూ వివిధ కూరగాయలు, ఆకుకూరల వల్ల కలిగే ప్రయోజనాల పై వారికి అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజనం నిరంతరం కొనసాగే ప్రక్రియ అని, అయితే గడిచిన కొన్ని సంవత్సరాల నుండి ఈ పథకం కింద సరైన దరఖాస్తులు రానందున నల్గొండ జిల్లాలో ప్రత్యేకంగా డ్రైవ్ లా నిర్వహించి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందు కు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 1,2017 నుండి ఇప్పటివరకు కుటుంబ పెద్ద మరణించి ఉంటే ఆ కుటుంబానికి ఒకేసారి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అందుతుందని తెలిపారు. అందువల్ల అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తహశీల్దారులు వారికి వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి ఆర్డీవోలకు పంపించాలని చెప్పారు. దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, ఎంపీడీవో ఎస్.పి. వెంకన్న , తహశీల్దార్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.




## రైజింగ్ స్టార్ కృషి అభినందనీయం రావిరాల

ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 2




నకిరేకల్ పట్టణంలోని శివాజీ నగర్ లో రైజింగ్ స్టార్ గణేష్ ఉత్సవ సమితి గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బాల బాలికల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు వక్తృత్వ పోటీలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని లయన్స్ క్లబ్ పూర్వ జోన్ చైర్మన్ రావిరాల అశోక్ చెప్పారు,సోమవారం రాత్రి రైజింగ్ స్టార్ గణేష్ మండపం వద్ద చిన్నారులు ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు,గత 14 సంవత్సరాలుగా రైజింగ్ స్టార్ యువకులు గణేష్ ఉత్సవాలను ప్రత్యేక ఆకర్షణతో నిర్వహిస్తున్నారని వివరించారు, నకిరేకల్ లోనే ఎత్తైన మట్టి విగ్రహాన్ని ఈ సారి ఏర్పాటు చేశారని ప్రశంసించారు,ఈ కార్యక్రమంలో రైజింగ్ స్టార్ గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకు లను అధ్యక్షుడు లయన్ కందాల ప్రేమ్నాద్ రెడ్డి, లయన్ రావిరాల అశోక్, లయన్ బూత్కూరు వెంకట్ రెడ్డి, ఘనంగా సన్మానించారు.

## బ్రాహ్మణ వెల్లంల ఉదయం సముద్రం రిజర్వాయర్ ప్రదాత వైయస్సార్

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 2

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, బ్రాహ్మణ వెల్లెంల ఉదయసముద్రం రిజర్వాయర్ ప్రధాత, స్వర్గీయ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి. వర్ధంతి సందర్భంగా బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలోని ఆయన విగ్రహానికి నల్లగొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎం ఎల్ సి కేతావత్ శంకర్ నాయక్. నార్కెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య. పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వైయస్సార్ పుణ్యఫలితమే నేడు నకిరేకల్ నియోజకవర్గ మొత్తం సస్యశ్యామలంగా పంటలు పడుతున్నాయని ఆయన కొనియాడారు. ఆనాడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుని అనుమతి ఇవ్వడం ప్రాజెక్టు కోమటిరెడ్డి కళాని. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ఆయన కల నెరవేరిందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, యాదవ సంఘం అధ్యక్షులు నల్లబోతు సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె నరేందర్ రెడ్డి, సోమనబోయిన యాదయ్య,శిరసనవాడ వెంకన్న, మైల యాదయ్య, మోదుగు శేఖర్ రెడ్డి, బొడిగె స్వామి, చిరుమర్తి అశోక్, చిరుమర్తి నర్సింహా,మైల అంజయ్య,పల్లె రామాంజయ్య, పల్లె వెంకట్ రెడ్డి,సోమనబోయిన నర్సింహా, సోమనబోయిన లింగయ్య, సోమనబోయిన నర్సింహా (పెద్దగొల్ల),కొంపల్లి సైదులు, బింగి శ్రీను, సోమనబోయిన స్వామి,సోమనబోయిన నాగరాజు, సోమనబోయిన లక్ష్మణ్, సోమనబోయిన మధు, సోమనబోయిన సందీప్, సోమనబోయిన యాదగిరి, సోమనబోయిన మహేష్, సోమనబోయిన



వెంకన్న,కోమటి రెడ్డి మురళి, కుక్కల వెంకన్న,చిరుమర్తి వెంకన్న, గూడూరు కృష్ణా రెడ్డి, కొండ అనిల్, మానుపాటి నర్సింహా, మైల అంజయ్య, సోమన బోయిన శ్రీను,చిరుమర్తి నర్సింహా,చిరుమర్తి కోటేష్, మేడి కృష్ణయ్య, పొట్టపంగి స్వామి, హుస్సేన్, షేక్ మహబూబ్ అలీ,చాడ రాజురెడ్డి, విశ్వనాథుల గణేష్,బింగి సాయిరాం, దామేర వెంకటయ్య, పెండేల కుమార్, బొప్పని నర్సింహా,మేక రుద్రారెడ్డి,దామేర కొండయ్య నిమ్మల స్వామి, కొంపల్లి బాలరాజు,చెన్నారపు అంజయ్య,జంపు నర్సింహా, బత్తుల,సాయి, కొంపల్లి సాయిచరణ్, వెంకట్ తరుణ్, మోదుగు యశ్వంత్ రెడ్డి, జశ్వంత్ రెడ్డి, పున్న రాఘవేంద్ర, చెరుపల్లి గోపిక్రిష్ణ, గంజి రాజేష్, కట్టమళ్ళ ప్రవీణ్ రెడ్డి, వల్కి నిఖిల్, షేక్ అశ్రఫ్, కట్టమళ్ళ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు...

## వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు

చిట్యాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాగర్ల గోవర్ధన్, ఎద్దులపురి కృష్ణ, బెల్లీ సత్తయ్య, కోనేటి కృష్ణ, మేడిశెట్టి ఉమాశంకర్ ఇబ్రహీం, బొబ్బల రామ్ రెడ్డి, జిట్టా చంద్రకాంత్, ఏళ్ల శేఖర్, పోకల యేసు, పోకల అశోక్, సిలివేరు శేఖర్,ఎస్.కె ఫరీద్, జంపాల వెంకన్న, కోనేటి ఎల్లయ్య, ఇమ్మడి వెంకన్న, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి, మన్నె సైదులు, బూరుగు కిష్టయ్య, దాసరి వెంకన్న, బోడ శ్రీను, జిట్ట స్వామి, ఎస్ కే ముబీన్, గంగాపురం గణేష్, రావుల భాస్కర్ రెడ్డి, ఏలిమినేటి రవీందర్ రెడ్డి, జిట్టా రమేష్, కుక్కల టిల్లు, జిట్ట సాయిలు తదితరులు ఉన్నారు.

## కవిత సస్పెన్షన్ పై స్పందించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య...

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 2



బీజేపీ, కాంగ్రెస్ చేస్తోన్న ఆరోపణలనే కవిత చేస్తూ వస్తోంది. కవిత వెనుక ఎవరు ఉన్నారో అందరికీ అర్థం అవుతోంది..కేసీఆర్ కు రక్త సంబంధీకులైనా, పార్టీ నాయకులైనా ఒక్కటే. కవిత సస్పెండ్ తో పార్టీకి నష్టం లేదు.పార్టీ లైన్ దాటిన వారిపై చర్యలు సమర్ధనీయమే..మరోసారి కేసీఆర్ సీఎం కావాలని అంతా భావిస్తున్న తరుణంలో బహిరంగంగా కవిత వ్యాఖ్యలు సరికాదు..ఇరవై నెలలుగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై హరీష్ రావు, కేటీఆర్ అవిశ్రాంతంగా పోరాడుతున్నారు..అలాంటివారిపై విమర్శలు చేయడం సరికాదు ఆయన అన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేసిన బిజెపి నాయకులు

**ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 2** నరేంద్ర మోడీ మాతృమూర్తి పైన అనుచిత వ్యాఖ్యలుచేసిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను కేతపల్లి లో భారతీయ జనతా పార్టీ మండలాధ్యక్షులు పిట్టల



వెంకట్ ఆధ్వర్యంలో కాల్చడం జరిగినద, వెంకట్ మాట్లాడుతూ స్త్రీలకు గౌరవం ఇవ్వని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని స్త్రీలను అవమానించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ నాయకులకు రాజ్యాంగ విలువలు తెలవదని అలాంటి పార్టీని ప్రజలు బొంద పెడతారని ఘాటుగా వ్యాఖ్యానించారు,ఇలాంటి వ్యాఖ్యలు మరొకసారి చేస్తే రాహుల్ గాంధీని దేశం నుంచి ప్రజలు తరిమి కొడతారని విమర్శించారు, కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకురాలు అయిత గోని అనిత, సీనియర్ నాయకులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి,తాడోజి నరసింహచారి, మండల ఉపాధ్యక్షులు వీరబోయిన పాలనాగయ్య, సమ్మెట విజయలక్ష్మి,, మండల కోశాధికారి తోవిటి అఖిల్ ,బూత్ కార్యదర్శి పోకల రమేష్, తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## వినాయక మండపాలకు మైక్ సెట్ బహుకరణ

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 2** నకిరేకల్ బీజేవైఎం ఇంచార్జీ పజ్జూరి వెంకట్ రెడ్డి. షాపల్లి గ్రామ ముదిరాజ్ యూత్ వినాయక బృందానికి 23000/ రూపాయల విలువ గల ఆంప్లిఫైయర్ ఇప్పించడం జరిగింది. తమ ఉదారతను చాటుకున్నందుకు ముదిరాజ్ యూత్ వినాయక బృందం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ,వారి రాజకీయ ప్రస్థానంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.




# పేదల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ఆర్ పాలన

### మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి





**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 2 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వై.యస్. రాజశేఖర్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారని నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వైయస్సార్ 16వ వర్ధంతిని మంగళవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు విద్యార్థులు మేధావులు ప్రజల సంక్షేమమే ముఖ్యంగా పనిచేశారన్నారు. రైతులకు రుణాల మాఫీ తో పాటు ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతో మంది పేదలకు ఉచితంగా వైద్యం అందించడంలో వైఎస్ఆర్ సఫలీకృతమై ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అదేవిధంగా పేద బడుగు బలహీన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను అందించి విద్యార్థుల పక్ష పాతిగా చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. వైయస్సార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిసిసి సెక్రెటరీ కత్తుల కోటి, మంత్రి కోమటిరెడ్డి పిఎ మధుసూదన్ రెడ్డి, జాన్ రెడ్డి, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, రంజిత్ కుమార్, వెంకటేశం ఉన్నారు.

**నల్లగొండ మున్సిపాలిటీలో..** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని యూత్ కాంగ్రెస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్ ఆధ్వర్యంలో నల్లగొండ మున్సిపల్ కార్యా లయంలో ఘనంగా నిర్వహించారు.నల్గొండ మున్సిపాలిటీలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, మాజీ సర్పంచ్ దొంతినేని నాగేశ్వరరావు, పాదం అనిల్ కుమార్, గాదరి రవి, పెరిక అంజయ్య, పెరిక హరి ప్రసాద్ (చిట్టి), బోరిగం రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

### గత 8 నెలలుగా పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ ఆలిండియా కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్




నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 2 : తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ తక్షణమే విడుదల చేయాలనిఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటీ శంకర్ డిమాండ్ చేసారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణ కేంద్రంలోని వేలాది మంది విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ విద్యార్థి మహా ప్రదర్శన మా స్కాలర్ షిప్స్ మాకు ఇవ్వాలి, స్కాలర్ షిప్స్ బిక్ష కాదు మా హక్కు అంటూ నినాదించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 లో ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని నాటి ప్రభుత్వం తీసుకుని వచ్చిందనీ, ప్రభుత్వమే సామాజికంగా, ఆర్థికంగా వెనుక బడిన వర్గాల విద్యార్థులకు డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సులు, యూనివర్సిటీ విద్య చదువుతున్న విద్యార్యులకు ఈ ఫీజును చెల్లిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఫీజుల బకాయిలు చెల్లించలేదనీ, ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ పథకానికి సవరణలు చేసి ముందు విద్యార్థుల డబ్బులు పెట్టి చదువుకోవాలని తర్వాత మేము ఫీజు రియంబార్స్మెంట్ చేస్తామని వాదిస్తోందన్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలో 13 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులు చదువుతున్నారనీ, వారికి గత ప్రభుత్వాల బకాయి, కాంగ్రెస్ ఇవ్వాల్సిన నిధులు కలిపి 8,158 కోట్లు నిధులు ఇవ్వాలన్నారు.ప్రభుత్వ హాస్టళ్లు మూత పడ్డాయి. హక్కులు అడుగుతున్న విద్యార్థుల పై పోలీసులు అరెస్టు చేసి కేసులు పెడుతున్నారన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల గోడును వినడంలేదనీ, ప్రత్యర్థులను సన్యాసులు, దద్దమ్మలు అని తిట్టె రేవంత్ రెడ్డి ఫీజులు ఇవ్వకుండా దద్దమ్మ అయ్యారని ఫీజులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఫీజులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎమ్మెల్యేలను, మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, బుడిగ వెంకటేశ్, కోరే రమేష్ ,ముస్కు రవీందర్, రవి, మారుపాక కిరణ్, స్పందన, జగన్ నాయక్, జగదీష్ ఇద్దిరాములు, వీరన్న నాయక్, నవదీప్, రాకేష్, నవదీప్ , రమేష్, న్యూమాన్,హరికృష్ణ, ప్రణీత్, కళ్యాణి, తులసి, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# 20న భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాస కరపత్రం ఆవిష్కరణ

**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**

తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ నలగొండ జిల్లా పదవ మహాసభలు ఈనెల 20న నలగొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యండి సలీం తెలిపారు.మంగళవారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ (సీఐటీయూ) నలగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20న జరుగు జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులు అందమైన భవనాలు బహుళ అంతస్తులు నిర్మిస్తున్న తాపీ మేస్త్రీలు, మట్టి పనివారు, రాడ్ బెల్డింగ్, సెంట్రింగ్, కాంక్రీట్, కార్పెంటర్స్, పెయింటర్స్, ప్లంబర్, టైల్స్ ,మార్బుల్స్, ఎలక్ట్రిషన్, శానిటరీ, హౌస్ వైరింగ్ , పిఓపి, ఇంటీరియర్ డిజైనింగ్, గ్లాస్ ఫిట్టింగ్, స్టోన్ క్రషర్, ఇటుక బట్టి, రాయి కొట్టుట, సిమెంట్ బ్రిక్స్, ఇసుక క్వారీ, సున్నం బట్టి, ఆడ, మగ తదితర అడ్డ కూలీల పాత్ర అమోఘమైనదని దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ ఈ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులు అనేక కష్టాలు అనుభవిస్తున్నారని వారిని ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారుఈ మహాసభల జయప్రదం కోసం అన్ని రంగాల కార్మికులు వ్యాపారస్తులు అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక హార్థిక సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ (సీఐటీయూ )నలగొండ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సలివోజు సైదాచారి అవుట రవీందర్, కోశాధికారి దేవరపల్లి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు నోముల యాదయ్య, సాగర్ల మల్లయ్య, పాక లింగయ్య, సహాయ కార్యదర్శి భీమనపల్లి శంకర్, కొండేటి అంజయ్య మన్నే శంకర్ బత్తుల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ మండపాల వద్ద మాజీ ఎమ్మెల్యే కంచర్ల పూజలు ..



**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 2 :** పానగల్ రోడ్డు 19వ వార్డ్ లోని వివిధ కాలనీల్లో గల గణేష్ మండపాల వద్ద నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ హ్యాట్రిక్ కౌన్సిలర్ కొండూరు సత్యనారాయణ పూజలు నిర్వహించారు. ఆయా కాలనీలలో ఏర్పాటుచేసిన వి నాయకుల విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అదేవిధంగా గణపతి వద్ద నిర్వహించిన ఆటలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు రావుల శ్రీనివాస్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, మహిందర్ రెడ్డి,19 వ వార్డ్ నాయకులు ముశం దశరథ, కొంగల సైదులు, వింజమూరి లక్ష్మణ్, కొప్పు కిష్టయ్య, యాకల వెంకన్న, పుట్ట కొటయ్య, నిమ్మనగొటి శ్రీను, వివిధ గణపతులను ఏర్పాటుచేసిన యువకులు, మహిళలు, కాలనీల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**శాలిగౌరారం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 2 :**



గర్భిణీ స్త్రీలు ప్రతీ నెల నెలా పరీక్షలు చేయించుకొని పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని శాలిగౌరారం మండల వైద్యధికారిణి డాక్టర్ సూర్య శిల్ప అన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చైత్ర ఫౌండేషన్ ఛైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ జ్యోతి దంపతులకు కుమారుడు అభయ నందన్ పుట్టిన రోజు సందర్భంగా ఆసుపత్రి లో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణి చేశారు. క్లబ్ జోన్ ఛైర్మెన్ బుడిగె శ్రీనివాసులు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికహారం తీసుకొని డాక్టర్లు చెప్పిన సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ నిత్యం ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టు తున్నారన్నారు. రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతీ వారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికహారం అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి దామెర్ల శ్రీనివాస్, డీసీ మెంబర్ డెంకల సత్యనారాయణ, క్లబ్ మెంబర్లు కప్పల శ్రీకాంత్, గుండ్ల రామ్మూర్తి, ఎంఎల్ హెచ్ పి. శ్వేత, పిహెచ్ఎన్ రాములమ్మ, సూపర్ వైజర్లు మరియా, దయామణి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలుపాల్గొన్నారు.

# తుది జాబితా విడుదల

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 2** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీల ఓటర్ల ముసాయిదా జాబితా పై అఖిలపక్ష సమావేశాలు నిర్వహించి అభ్యంతరాలను సరిచేసి తుది ఓటర్ల జాబితాను ప్రచురించినట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఉమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఈ మేరకు తుది జాబితాను విడుదల చేస్తూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలోని అన్ని వార్డుల పోలింగ్ స్టేషన్ల యొక్క ఓటర్ల తుది జాబితాలను ప్రచురించి ఆయా గ్రామపంచాయతీలలో ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

వలిగొండ సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):

రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచి వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో గాదె జలంధర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12,790 గ్రామపంచాయతీలో సుమారు 20వేల మంది ఉద్యోగులు, కార్మికులుగా పనిచేస్తున్నారని అన్నారు. జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని, అదనపు పని అదనపు వేతనం చెల్లించాలని, మరణించిన కార్మికుల కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని, రాష్ట్రంలో



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం మూడంచెల స్థానిక సంస్థలకు నిధులు, విధులు పూర్తిస్థాయిలో అన్ని ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని వెంటనే అమలుపరిచి గ్రీన్ చాలెంజ్ ద్వారా ప్రభుత్వమే నేరుగా 20 25 జనవరి నుండి వేతనాలను కార్మికుల అకౌంట్లో వేయాలని కోరారు. ప్రతి కార్మికునికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ కి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు

మోత్కూర్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

బడుగు , బలహీన వర్గాలకు ఆశాజ్యోతి, దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయా సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యూత్ కాంగ్రెస్. మండల అధ్యక్షులు సందీప్ పిలుపునిచ్చారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎన్. ఎస్. యు. ఐ, యూత్ కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హాయంలో పేదల సంక్షేమానికై ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్ తో పాటు రైతులకు ఉచిత కరెంట్, దేశంలో ఎక్కడలేని విధంగా 108 అంబులెన్స్ లు ప్రవేశపెట్టి పేదల సంక్షేమంపై నిరంతరం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. పేదల గుండెలలో చిరస్థాయిలో



నిరంతరం కృషి చేసిన రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కారు పోతుల వెంకన్న గౌడ్, వివేగ్, మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీను యాదవ్ , మండల ప్రధాన కార్యదర్శి . బుషిపాక రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కెమిడి సైదులు , బుశిపాక నర్సింహ్మా, ( జైపాల్ రెడ్డి ) మడిగే శేఖర్ , బుషిపాక నరేష్ , ఎం. డి. ఖలీల్, తొంట నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల బకాయి వేతనాలుచెల్లించాలని ధర్నా

రామన్నపేట సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం మండల ప్రధాన కార్యదర్శి నకిరికంటి రాము మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్నారని,చాలీచాలని జీతాలతో బతుకులు భారంగా మారాయని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానంతో గ్రామపంచాయతీ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 5 నెలలుగా జీతాలు లేక ఇబ్బంది కార్మికులు పడుతున్నారని, వారికి వెంటనే జీతాలు చెల్లించాలని,గ్రామపంచాయతీ కార్మికుల పేర్లు ఆన్లైన్లో లేని వారి పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలని,కారోబార్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేశారు 51 జీవోలు రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని



మల్టీపర్పస్ విధానాన్నికాకుండా రంగాలవారీగా విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 26వేల వేతనం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం మహిళా కన్వీనర్ మంచాల రేణుక, చిన్న లచ్చి, స్వామి, ఉప్పునూతల నరసింహ, బొడ్డు సాలయ్య, చిత్రకంటి శోభ, గాదె ముత్తమ్మ ,జింక లక్ష్మమ్మ, ములకలపల్లి జయమ్మ ,మట్టి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలి.

.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

వలిగొండ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. మంగళవారం మండలంలోని మందాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయి, ఎన్ని నిర్మాణంలో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారుడితో మాట్లాడుతూ బేస్ మెంట్ లెవల్ వరకు డబ్బులు పడాయా అని అడిగితే వాళ్ళు వచ్చాయని చెప్పడం జరిగింది. కలెక్టర్ కి ఇందిరమ్మ లబ్ధిదారులు గోడలునిర్మాణం కూడా పూర్తి చేస్తున్నాం అని చెప్పడం జరిగింది.త్వరగా ఇల్లు పూర్తి చేసుకోవాలి అని తెలిపారు , పంచాయతీ సెక్రటరీ, హౌసింగ్ ఏఈ కూడా ఇంటి నిర్మాణ పనులకు సంబంధించి ఇటుక, ఇసుక కూడా ఇప్పించారు అని తెలిపారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ లింగుస్వామి, హౌసింగ్ ఏఈ కిరణ్ లబ్ధిదారులకు బాగా సహకరిస్తున్నారని వారిని సన్మానించారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాలకుర్తి లక్ష్మీ నరసింహ శర్మ శత జయంతి ఉత్సవాలు

గుండాల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



: మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో బ్రహ్మశ్రీ పాలకుర్తి లక్ష్మీ నరసింహ శర్మ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తులు నివాళులు అర్పించారు. వేద పండితులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు, శత జయంతి ఉత్సవాలు నిర్వహించారు.గురువారం అన్నదానం తో పాటు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.ఉత్సవాల సందర్భంగా నిఖిల్ శర్మకు కొత్త పట్టు వస్త్రాలతో గురు దక్షిణ సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పండ్లు పంచారు.ఈ కార్యక్రమంలో జువాజీ, కృష్ణ, చిందం ప్రకాష్, రామచంద్ర, బుక్క బాలలింగం, బజ్జూరి నాగరాజు, శ్యాంశెట్టి శ్రీనివాసు, నాంద్ర సిద్దారెడ్డి, గిరకద్దుల శ్రీనివాస్, పొడి శెట్టి వెంకన్న, కుంచాల సుశీల, నాంద్ర వెంకటలక్ష్మి, బొల్లం అనిత, మేకల మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



రామన్నపేట సెప్టెంబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు సుభాష్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం డి.జమీరుద్దీన్ మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ,,ఫీజు రీయంబర్స్మెంట్,రైతులకు ఉచిత కరెంట్, రైతు రుణమాఫీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,లాంటి సంక్షేమ పథకాలు వైయస్సార్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మహానేతని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్ , మహమ్మద్ నాసర్, జెల్లా వెంకటేశం, సాల్వేర్ లింగం, మొహమ్మద్ అక్రం, అప్పం లక్ష్మీ నారాయణ, కొత్తపల్లి అబ్రహం కుమార్, కోట సుధాకర్ , గొలుసుల ప్రసాద్ ,కొమ్ము శేఖర్, గోదాసు శీను ,లవణం సాయి, మహమ్మద్ రిజ్వాన్, ఉపేందర్, విష్ణు ,అంజయ్య ,మొహమ్మద్ జమాలుద్దీన్, రుద్రాల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## పేదల గుండె చప్పుడు... వైయస్ రాజశేఖర్

రెడ్డిబీబీనగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



:దేశంలోని అనేక రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండె చప్పుడు అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ లు పేర్కొన్నారు. మండలంలోని గూడూరు టోల్ ప్లాజా వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పాదయాత్ర చేసి రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దేశం ముత్యాలు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్, నాయకులు పెంట బోయిన రాము, ఏర్పుల ప్రేమ్ రాజ్, ఆరుముల్ల జహంగీర్, మొలగారం పాండు, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, పెద్దమ్మ గుడి చైర్మన్ భువనగిరి బాల్ నర్సింహ్మా, బొడ్డు భాస్కర్, మునిగళ్ళ కృష్ణ, తోట మహేష్, గంజి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రేరణాత్మక వక్తగా రేపాక వాసి



అడ్డగూడూరు, సెప్టెంబర్ 02 ప్రభాత వార్త:

ఉత్తమ ప్రేరణాత్మక వక్త, శిక్షకుడిగా మండలంలోని డి.రేపాక గ్రామానికి చెందిన చిప్పలపల్లి కుమారస్వామి అర్హత సాధించానని మంగళవారం తెలిపారు. 50రోజుల ఆన్లైన్ శిక్షణ పూర్తిచేసిన సందర్భంగా రెండు రోజులు పాటు హైదరాబాదు మహానగరంలో ప్రముఖ ప్రేరేపణ వక్త గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నైపుణ్య అభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ఇంపాక్ట్ నిర్వహించిన కార్యక్రమంలో అంతర్జాతీయ శిక్షకులు, ప్రేరేపకుల సమక్షంలో తను పలు స్పీచ్ లు, యాక్టివిటీస్, అసైన్మెంట్లు, ఉత్తమ ప్రసంగంలో ప్రతిభ కనబరిచి ముందంజలో నిలిచినందుకు గంప నాగేశ్వరరావు, హైదరాబాద్ లయన్స్ క్లబ్ చైర్మన్ మనోహర్ రెడ్డి చేతుల మీదగా ఉత్తమ ప్రదర్శన ప్రేరేపణ వక్త, శిక్షకుడిగా సర్టిఫికెట్ ఆయన అందుకున్నారు.

# రైతులకు తప్పని యూరియా కష్టాలు..

### అరకొర సరఫరా.. అందరికీ అందని యూరియా. ఆందోళనలో రైతన్నలు.

త్రిపురారం. ప్రభాతవార్త:

ప్రస్తుత వాన కాలం సీజన్ లో రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా కోసం రైతులు ప్రతిరోజు స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ముందు రైతులు, మహిళలు వేకువజాము నుండి బారులు కట్టి రోజుల తరబడి ఎదురుచూస్తున్న అరకొ ర సరఫరాతో రైతులు పనులన్నీ మానుకొని ఎన్నో వ్య య ప్రయాసలకోర్చి గంటలకు క్యూలైన్ లో నిలిచి ఉన్నప్పటికీ వచ్చిన ఒక లోడు యూరియాని అందరికీ అందించలేకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. మండల కేంద్రంలోని పా క్స్ కార్యాలయం ముందు క్యూ లైన్ లో నిలిచిన రైతులను అదుపు చేయడం పోలీసుల తరం కావడం లేదు. పోలీసుల పహారాలో వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో యూరియా పంపిణీ జరుగుతున్నప్పటికీ అది కాస్త పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు



వినిపిస్తున్నాయి. రైతుల అవసరాలకు రిటైల్ షాపుల వారు రహస్యంగా 5 నుండి 800 కు ఒక బస్తా విక్రయిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుత సీజన్ కు అవసరమైన యూరియా మండలంలోని ఆయకట్టు ఆయకట్టేతర ప్రాంతాల రైతులకు వారు వెయ్యి టన్నులు అవసరం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇలా రోజుకు ఒక లారీ రెండు లారీలు వస్తే అందరికీ యూరియా అందించడం కష్టమని, రైతుల కష్టాలను గమనించి పెద్ద స్థాయిలో జిల్లా మార్క్ఫెడ్ అధికారులకు సంప్రదిస్తే మండలానికి అధికంగా యూరియా సరఫరా చేయవచ్చుం టున్నారు. దీనిపై అధికార పార్టీ నాయకులు దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.




# ప్రజలందరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి

త్రిపురారం.ప్రభాతవార్త:



మానవాళి యావత్తు సుఖ సౌఖ్యాలతో ఉండేందుకు నిష్కలంకమైన మనసుతో ఆధ్యాత్మికత భావనతో ప్రజలందరూ ఉండాలని ఎస్ఐ కైగూ రి నరేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అడవిదేవులపల్లి రోడ్డులో గల ఏర్పాటు చేసిన మహాగణపతి మండపం వద్ద నిర్వహించిన మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, అనుముల వెంకట్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన గణపతి మండపాల వద్ద నిర్వాహకులు దాతల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రజలలో భక్తి భావం పెరగటంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ పట్ల ఆసక్తి కలగడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పిబి రవి, కరుణాకర్,పోలగాని సైదులు గౌడ్ తదితరులున్నారు.

# పంచాయతీ ఓటర్ల తుది జాబితా విడుదల

మిర్యాలగూడ. సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల షెడ్యూల్ ప్రకారం మంగళవారం మిర్యాలగూడ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 తుది ఓటర్ల జాబితాను ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శేషగిరి శర్మ మాట్లాడుతూ మండలంలోని 46 గ్రామపంచాయతీలలో గల వార్డులకు సంబంధించిన ఫోటో ఓటర్ జాబితాలపై గతనెల 30 వరకు అభ్యంతరాలు స్వీకరించి వాటిని 31న పరిశీలించి ఈనెల రెండున తుది జాబితా ప్రకటించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నహాకాల్లో భాగంగా ఎన్నికలు ఎప్పుడు ప్రకటించిన వాటిని నిర్వహించేందుకు సర్వసన్నద్ధం గా ఉన్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి



డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎంపీ ఓ మాతంగి రమేష్, కార్యాలయ పరివేక్షకులు పి కరుణాకర్ రావు, సీనియర్ అసిస్టెంట్ జమాల్ పాషా. సిబ్బంది ఫిరోజ్, పోశయ్య.చారి, పృద్వి, నారాయణదాసు మణికంఠ తదితరులున్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి




త్రిపురారం. ప్రభాతవార్త:

శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు వివిధ క్రీడాంశాల్లో తమలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడే క్రీడలకు ప్రాధాన్యతని చ్చి చదువుతోపాటు వాటిల్లో కూడా రాణించాలని తహశీ ల్దార్ గాజుల ప్రమీల అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా అన్ని యాజమాన్యాల పరిధిలోని బాల బాలికలకు అండర్ 14, 17 విభాగాలలోనిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం వివిధ విభాగాల్లో నిర్వహించిన క్రీడల ముగింపు సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలోనే బాల, బాలికలు శారీరధారుఢ్యం, స్నేహ సంబంధాల పెంపులో భాగంగా వివిధ క్రీడాంశాలలో పలు మెళుకువలు నేర్చుకుని తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలుగులోకి తీసుకొచ్చే ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అండర్ 14,17 బాలబాలికలకు డాక్టర్స్ రెడ్డిస్ ల్యాబ్ సౌజన్యంతో తహశీ ల్దార్ గాజుల ప్రమీలతో కలిసి బహుమతులు అందజేసినట్లు ఎంఈఓ రామావత్ ర వి నాయక్ తెలిపారు. మండల స్థాయిలో వివిధ విభాగాలలో ఎంపికైన జట్లు నియోజకవర్గ స్థాయి క్రీడల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూనె సత్యనారాయణ, కిన్నెర బాబు, ఫిజికల్ డైరెక్టర్లు ఏడుకొండలు, మజ్జిగపు కరుణాకర్ రెడ్డి, లలిత, అండాలు, రవీందర్ రెడ్డి, రజిత, ఉపాధ్యాయులు కట్ల మధుసూదన్, పులిజాల విష్ణుకుమార్, శ్రీనివాస్, వెంకట్, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# డాక్టర్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

మిర్యాలగూడ. సెప్టెంబర్ 2 ప్రభాతవార్త.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, జన హృదయ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం స్థానిక బంగారుగడ్డలో గల వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికొరకు చేపట్టిన పలు పథకాలు నేటికీ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచాయన్నారు. రైతులకు ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ పథకం, రైతు రుణమాఫీ, ఫీ రియంబర్స్మెంట్ తదితర పథకాలను నేటి పాలకులు సైతం అమలు చేయడం హర్షనీయమన్నారు. పేద ప్రజల గుండెల్లో చేరుకొని ముద్ర వేసిన ఆయన స్ఫూర్తితో అందరూ నడుచుకోవాలన్నారు. ఆయన సిద్ధాంతాలు భావితరాలకు బాటలు వేసేలా ఉన్నాయని వాటిని ఆచరించడం మన కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్. పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి. నాయకులు చిలుకూరు బాలు. ఉబ్బ పెల్లి కాశయ్య. 25 వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులున్నారు.

# యూరియా కష్టాలు గంటల తరబడి పడిగాపులు

మాడుగులపల్లి, సెప్టెంబర్02 ప్రభాతవార్త.

వాన కాలం సీజన్ లో రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా కోసం రైతులు ప్రతిరోజు స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సబ్ సెంటర్ మాడుగులపల్లి నందు రైతులు,మహిళలు వేకువజాము నుండి బారులు కట్టి రోజుల తరబడి ఎదురుచూస్తున్న అరకొ ర సరఫరాతో రైతులు పనులన్నీ మానుకొని ఎన్నో వ్య య ప్రయాసలకోర్చి గంటలకు క్యూలైన్ లో నిలిచి ఉన్నప్పటికీ వచ్చిన ఒక లోడు యూరియాని అందరికీ అందించలేకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. పిఏసీఎస్ మాడుగులపల్లి, సబ్ సెంటర్ కార్యాలయం ముందు క్యూ లైన్లో నిలిచిన రైతులను అదుపు చేయడం పోలీసులకు తలనొప్పిగా మారిందని పోలీసుల పహారాలో వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో యూరియా పంపిణీ జరుగుతున్నప్పటికీ అది కాస్త పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతుల అవసరాలకు రిటైల్ షాపుల వారు రహస్యంగా మండలం లోని ఓ గ్రామంలో 800 కు ఒక బస్తా విక్రయిస్తున్నట్లు



సమాచారం. ప్రస్తుత సీజన్ కు అవసరమైన యూరియా మండలంలోని ఆయకట్టు ఆయకట్టేతర ప్రాంతాల రైతులకు వారు వెయ్యి టన్నులు అవసరం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇలా రోజుకు ఒక లారీ రెండు లారీలు వస్తే అందరికీ యూరియా అందించడం కష్టమని, రైతుల కష్టాలను గమనించి పెద్ద స్థాయిలో జిల్లా మార్క్ఫెడ్ అధికారులకు సంప్రదిస్తే మండలానికి అధికంగా యూరియా సరఫరా చేయవచ్చుం టున్నారు. దీనిపై అధికార పార్టీ నాయకులు దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

మిర్యాలగూడ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆరోవాడు కౌన్సిలర్ సాదినేని స్రవంతి శ్రీనివాసరావు అన్నారు పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం వార్డు మాజీ కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 1200 మంది భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. ఈ ప్రాంత ప్రజలు సుఖశాంతులతో ఆనందంగా జీవనం గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మురళీ చారి, నాగేశ్వరరావు, మేకల వెంకన్న, రాపోలు శ్రీను, శ్రీనివాస చారి, సతీష్, పిచ్చయ్య, చింటూ, నాని, రుషి, భరత్, సిద్దు, శివ సాయి, తదితరులు పాల్గొన్నారు.



# ఇంపాక్ట్ ఉత్తమ ప్రాజెక్ట్ డైరెక్టర్ అవార్డు ను అందుకున్న శ్రీలత

నేరేడుచర్ల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ లో వ్యక్తిత్వవికాసాం , నా రిసెల్ విభాగంలో నేరేడుచర్లకు చెందిన వీరవల్లి శ్రీలత ఉత్తమ ప్రాజెక్ట్ డైరెక్టర్ గాఎంపికై అవార్డు నందుకున్నారు, ఇంపాక్ట్ క్లబ్ ,నా రిసెల్ విభాగంలోమహిళలు శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆర్థిక తదితర సంబంధిత కార్యక్రమాలను నిర్వహిస్తారు, సమాజంలో ఒక గుర్తింపు రావాలి అన్న లక్ష్యంతో నా రిసెల్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు, మహిళలు వంటింటికే పరిమితం కాదు ఇంట్లో ఉండి ఆర్థికంగా సంపాదించుకోవచ్చు వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడే ధైర్యాన్ని ఇస్తుంది, నారీ సెల్ లో 20 రీజియన్స్ నుంచి 20 మంది నారి సెల్ డైరెక్టర్లు ప్రతినెల అభ్యున్నతికి సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉంటారు. అందులో



భాగంగా రీజియన్ 2 నుంచి వీరవల్లి శ్రీలత నారీసెల్ రీజనల్ డైరెక్టర్ గా, సీడ్ బాల్స్ యొక్క ముఖ్య ఉద్దేశం విత్తనవంతులు , ఎవరు వెళ్లలేని ప్రదేశాలకి సీడ్ బాల్ చేసి విసరడం వల్ల అక్కడ అవి మొలకెత్తి ఒక మహా వృక్షంలో అవుతుంది మన ముందు తరాల వారికి ఆస్తిపాస్తులు ఇవ్వటం ఎంత ముఖ్యమో మంచి ఆరోగ్యం ఆయుష్షుని ఇవ్వటం కూడా అంతే ముఖ్యమని, మిషన్ వన్ లాక్ సీడ్ బాల్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా ఆగస్టు 31 నాటికి ఒక లక్ష సీడ్ బాల్స్ లక్ష్యాన్ని పూర్తి చేసినందుకు ఉత్తమ ప్రాజెక్టు డైరెక్టర్ అవార్డు కు ఎంపిక కాగా హైదరాబాదులో లకిడికపూల్ లో ఐసిఐ కార్యాలయం లో మిషన్ 1 లాక్ సీడ్ బాల్స్ సాఫల్య సక్సెస్ మీట్ లో శ్రీలతను ఘనంగా సన్మానించి, ఉత్తమ ప్రాజెక్టు డైరెక్టర్ అవార్డును అందజేశారు. ఈ అవార్డు పొందడానికి 20 రీజియన్ నారీ సెల్ డైరెక్టర్స్ అందరూ కూడా ఐకమత్యంగా పనిచేసే 111111 సీడ్ బాల్స్ ని పూర్తి చేయగా ఈ అవార్డుకు ఎంపిక అయ్యా, ఈ అవార్డు పంపిణీలోఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ మాధవి , నారీసెల్ అడ్వైజర్ నళినీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వరి వడ్డమాని , యంగ్ అండ్ డైనమిక్ నారీసెల్ డైరెక్టర్ దేవరపల్లి తబిత, సంధ్యారాంకరణం, సునీత , జగదీశ్వరి గారు, నవనీత,విజయలక్ష్మి, కీర్తి,శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# సమ భావన గ్రూపుల ఏర్పాటు పై అవగాహన

నేరేడుచర్ల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా93 వ రోజు మంగళవారం 09,10వ వార్డులలో తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి కల్పించి, డెంగ్యూ మలేరియాపై ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు



విధి వ్యాపారులు సిఐజి ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు , నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. వన మహోత్సవం లో భాగంగా వార్డులలో రోడ్డుకి ఇరువైపుల మొక్కలు నాటారు,ఈ కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి , వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మాఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘాంసభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

# మినీ ట్యాంక్ బండ్ పనులను పూర్తి చేయాలి

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త :

హుజూర్ నగర్ పట్టణం లోని ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చే అభివృద్ధి పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ బృందం ఆధ్వర్యంలో ఊర చెరువు మినీ ట్యాంక్ బండ్ ప్రాంతాన్ని పరిశీలించి అనంతరం ఐరిగేషన్ ఈ ఈ అశోక్ కుమార్ కు వినతిపత్రం అందించి ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ 8 కోట్లతో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. వెంటనే పనులను పూర్తి చేసి ట్యాంకుబండ్ ను పట్టణ ప్రజలకు వాడుక కోసం అందుబాటులోకి తేవాల న్నారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి బంగారు షాపుల వరకు ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న ఇండ్లకు సంబంధించి న మురుగునీరు మొత్తం చెరువులోకి వెళ్లే విధంగా మురుగు



కాలువ ను ఏర్పాటుచేసి ఆ మురికి నీరు మొత్తం చెరువు లోకి వెళుతుందన్నారు. సిపిఎం పార్టీ ఈ విషయంలో అభ్యంతరం తెలిపిన ముందస్తు అవగాహన లేకుండా అధికారులు ఇష్టం వచ్చినట్లుగా ట్యాంక్ బండ్ పనులు చేశారని విమర్శించారు. దీనివల్ల పట్టణంలో చిన్నపాటి వర్షం వచ్చిన మురుగు కాలువల ద్వారా శివాలయం బజార్ కు వచ్చి కాలువ పొర్లిపోయి సమీపంలోని ఇళ్లలోకి నీరు చేరే సంఘటనలు ఎన్నో జరిగాయి అన్నారు. మురు గు నీరు వల్ల సమీపంలోని వరపతి సంఘంలో నిల్వ ఉన్న ఎరువులు తడిసి పోయి 80 వేల నష్టం జరగడం తో పాటు చెరువు కట్ట తెగిపోవటం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు కట్టపై పాదచారు లు, స్థానికుల కొరకు వాకింగ్ చేసేలా రోడ్డు వేయకపోవడం తో కంప చెట్లతో నిండి అస్తవ్యస్తంగా మారిందన్నారు. అలాగే చెరువు లో బతకమ్మ ఘాట్ నిర్మించిన దానిని అసంపూర్తిగా వదిలేశా న్నారు. చెరువు మొత్తం కంప చెట్లతో, పిచ్చి మొక్క లతో నిండిపోయిందని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి గతంలో చేసిన పనులపై పూర్తిస్థాయిలో విచారణ చేసి మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి చేయాలని కోరా రు .ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శీలం శ్రీను, తుమ్మకొమ్ము యోన, తురక వీరయ్య, చిన్నం వీరమ ల్లు, పిట్టల నాగేశ్వర రావు, రేపాకుల వీరస్వామి, పంగ వెంకటి, చింతకాయల మల్లయ్య, ఇంటి తిరుప య్య , మీసాల వీరబా బు,గణపవరపు శ్రీను ఉప్పతల గోవిందు,పాశం వీరబాబు, దుగ్గి వేణు ముసిని శంభయ్య, జానో తు వెంకటేష్ నాయక్ గుగ్గిళ్ళ నరసింహారావు, పంగా కృష్ణ, గుంజా ధన మూర్తి తదితరులు పాల్గొ న్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన సంబరాలు

నేరేడుచర్ల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ప్రముఖ సినీ నటుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సంబరాలను నేరేడుచర్ల లో ప్రధాన కూడలి వద్ద మంగళవారం నియోజక వర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు ఆధ్వర్యం లోఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగాభారీ కేక్ కట్ చేసి , కేక్ , పండ్లు పంపిణీ చేశారు, అనంతరంసరికొప్పుల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికలలో 100 శాతం విజయం తో దేశం లోనే గొప్ప విజయాన్ని అందేలా వ్యూహం రచించి కూటమి విజయం లో ప్రముఖ పాత్ర వహించింది జనసేన పార్టీ అని రాబోయే రోజుల్లో కూడా జనసేన పార్టీ తెలంగాణలో కూడా బలమైన శక్తి గా ఎదిగేలా పవన్ కళ్యాణ్ వ్యూహ రచన చేస్తున్నారని అన్నారు,ఈ జన్మదిన కార్యక్రమంలోవాసునాయుడు,కొమ్మరాజు



శ్రీను, నాగ చారి, సాయి చరణ్,అంజి, విజయ్,ఆనంద్,యూసుఫ్, మహేష్,ప్రతాప్, వంశీ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు





# సిపిఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త:



ఈనెల 21న చండీగఢ్ లో జరిగే సిపిఐ పార్టీ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్ర శేఖర్ పిలుపు నిచ్చారు. మంగళ వారం హుజూర్ నగర్ పట్టణం లోని సిపిఐ కార్యాలయం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ జాతీయ మహాసభ లకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు నిర్వహించిన ట్లు తెలిపారు. ఈ జాతీయ మహాసభ లో పార్టీ భవిష్యత్తు పోరాటాలు, ఉద్యమాలపై కీలక నిర్ణయాలు తీసుకొని అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రం లో యూరియా కొరతను నివారించి రైతాంగాన్ని ఆదుకో వాలని కోరారు. దేశానికి అన్నం పెట్టే రైతులు యూరియా కోసం సహకార సంఘాల ఎదుట ఆం దోళన చేయడం బాధాకరమన్నా రు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్రానికి అవసరమైన యూరి యాను పూర్తిస్థాయిలో సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని రైతాంగ హక్కుల ను కాల రాస్తే సహించేది లేదని హెచ్చరించారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇందిర మ్మ ఇళ్లను మంజూరు చేయాల న్నారు. ఇండ్లు నిర్మించుకు నేందుకు ముందుకు వచ్చే పేద లందరి కీ ఇల్లు నిర్మించుకునేం దుకు 5 లక్షలు అందజేయాల న్నారు. భారీ వర్షాలకు దెబ్బతి న్న పంటలకు రైతులకు ఎకరా నికి 25 వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలని డిమాం డ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావు ల రాములు, జిల్లా కమిటీ సభ్య లు గుండు వెంకటేశ్వర్లు, జక్కుల రమణ పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్,

నేరేడుచర్ల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త





సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా నేరేడుచర్లకు చెందిన యారవ శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యుడిగా గుంజ రవీందర్ లుఎన్నికయ్యారు, తుంగతుర్తి లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం3వ మహాసభలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన యారవశ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డునిధులను కార్మికులకే ఖర్చు చేయాలన్నారు.కార్మికుల పెండింగ్ క్లైములనువెంటనేపరిష్కరించాలని. అడ్డాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా కమిటీలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు

# పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు పట్టణానికి చెందిన వ్యాపారి కొత్త వెంకటేశ్వర్లు ..సుజాత దంపతులతోపాటు వారి కుమారులు ప్రదీప్, సందీప్‌లు మంగళవారం రూ.30 వేల విలువ చేసే కంప్యూటర్‌ను పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం దాడి నర్సి రెడ్డి, ఉపాధ్యాయబృందం దాతలను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయప్రద,శైలజ,వాసవి క్లబ్ సభ్యులు తమ్మన సుజాత,ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అట్టహాసంగా మండల స్థాయి క్రీడలు ప్రారంభం

**నిత్యం ఏదో ఒక క్రీడ ఆడించాలి**
**కాల నిర్ణయ పట్టిక రూపొందించాలి**
**ఎంఈఓ చందా రమేష్**

**రాజాపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** పాఠశాలల్లో నిత్యం ఏదో ఒక క్రీడా విద్యార్థులతో ఆడించాలని, కాల నిర్ణయ పట్టికలో రూపొందించుకోవాలని రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ కోరారు.రాజాపేట మండల పాఠశాల క్రీడాసమాఖ్య (ఎస్జీఫ్)ఆధ్వర్యంలో మండలస్థాయి ఆటలపోటీలు మంగళవారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మైదానంలో మండల విద్యాధికారి చందా రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రోజు ఏదో ఒక ఆట తప్పకుండా ఆడాలని ఆ విధముగా వ్యాయామ ఉపాధ్యాయులు కాలనిర్ణయ పట్టిక రూపొందించుకోవాలని కోరారు.క్రీడాస్ఫూర్తి తో ఆటలు ఆడాలని గెలుపు ఓటములు ముఖ్యం కాదని ప్రతి క్రీడాకారుడు ఆ విధముగా మానసికంగా సంసిద్ధులు కావాలని కోరారు.క్రీడలుమానసిక ఉల్లాసానికి,దేహదారు



ఢ్యానికి ఎంతో ఉపయోగపడతాయి అని సోషల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్ పి. సుధాకర్ అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు ఊటుకూరి అశోక్‌గౌడ్,నేమిల మహేందర్ గౌడ్, గౌటె లక్ష్మణ్, బుడిగె పెంటయ్య గౌడ్ , సంధిల భాస్కర్ గౌడ్ లకు ఎస్జీఫ్ సెక్రటరీ పాలకోటి మధు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొని మహేందర్ గౌడ్ , గౌటె లక్ష్మణ్ లు మాట్లాడుతూ రాజాపేట లో భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలకు ఎల్లప్పుడు సహకరిస్తామని తెలిపారు.వివిధ గ్రామాల నుండి 250 మంది క్రీడా విద్యార్థినులు వివిధ ఆటలలో పాల్గొన్నారు.



బుధవారం బాలురకు పోటీలు జరుగుతాయని మధు తెలిపారు.ఈ సందర్భముగా కో కో జాతీ యకోచ్,రఘునాథపూర్ వ్యాయామ ఉపాధ్యాయుడు నాతి కృష్ణమూర్తిని సన్మానించారు.ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు ఎల్. రవీంద్ర రెడ్డి, బి. వసంత, ఎన్. విజయలక్ష్మి, జి.కోటిరెడ్డి,టి.రాజు,వ్యాయామ ఉపాధ్యాయులు సంపత్,వరలక్ష్మి,ఆశా, శిరీష,యాకూబ్, శ్రుతి , జి.బాలరాజు తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న ముఖ్య అతిథులు స్వయంగా క్రీడలను ఆడి ప్రారంభించారు.




## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుర్చీలు అందజేత

**ఆలేరు,సెప్టెంబర్2,ప్రభాతవార్త:**



ఆలేరు మండలం గ్రామంలో శారాజీపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి మంగళవారం,దాతలు,గ్రామ మాజీ ఎంపీటీసీ రచ్చ కావ్యశ్రీ, రాం నర్సయ్య, ఆలేరు మూడవవార్డ్ కౌన్సిలర్ బేతి రాములు ముప్పై కుర్చీలను అందజేశా రు.ఈ సందర్భంగా పీఎచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ భార్గవి మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధికి, అడుగగానే, కుర్చీలను అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఆసుపత్రి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తు న్న సిబ్బంది,మరింత సేవలు అందించి,ఆసుపత్రి కి మంచి, పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.అనంతరం దాతలు రచ్చ కావ్యశ్రీ, రాం నర్సయ్య, బేతి రాములులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సిబ్బంది, కృష్ణారెడ్డి,శోభారాణి, యాకయ్య, అనూజా, సునీల్, ఫజల్, మరియమ్మ, పార్వతి, నాయకులు పుట్ట మల్లేష్, బింగి రవి, శనిగరం రవి, శరాబు సంతోష్, అంజన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**మోటకొండూర్ ,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**



కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడాన్ని నిరసిస్తూ మోటకొండూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీ ఆర్ ఎస్ శ్రేణులు కలిసి దగ్ధం చేశారు. బస్టాండ్ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు.సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి కాళేశ్వరం ప్రాజెక్టుపై నిరాధార ఆరోపణలు చేయడం కాంగ్రెస్ అసలైన దురుద్దేశాన్ని బయటపెడుతుందని విమర్శించారు. ప్రాజెక్టు ద్వారా కోట్ల మంది రైతులకు, ప్రజలకు మేలు జరుగుతుందని చూడలేకనే కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి పల్ల వెంకటరెడ్డి మాజీ మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి,ఎగ్గిడి కృష్ణ, జీవిక పల్లిపల్లి వెంకటేష్,నల్ల జంగిర్, బీఆర్ఎస్, నాయకులు కార్యకర్తలు తదితరులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో బిఆర్ఎస్ పార్టీ రాస్తారోకో

**యాదగిరిగుట్ట ,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్టలో కాళేశ్వరం ప్రాజెక్టు కేసును సిబిఐ కు అప్పజెప్పడం నిరసిస్తూ మంగళవారం వైకుంఠద్వారం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి యాదగిరిగుట్ట బస్టాండ్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిభోమ్మను దహనం చేసిన బి ఆర్ ఎస్ శ్రేణులు,ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ పై సిబిఐ కీ అప్పాజెప్పడం ను నిరసిస్తూ ప్రభుత్వ వైఖరికి రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని తెలంగాణ రాష్ట్ర రైతులు చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని రైతులకు యూరియా అందకా వ్యవసాయం చేసే ప్రతిరైతు నష్టపోతున్నారని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యకుడు కర్రే వెంకటయ్య పట్టణ పార్టీ అధ్యక్షులు పాపట్ల నరహరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్,మాజీ జెడ్ పిటిసి, తోటకూరి అనురాధ, పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి,మిట్ట వెంకటయ్య గౌడ్,అరె శ్రీధర్ గౌడ్, గంగసాని నవీన్, ఆవుల సాయి, ముక్కెర్ల సతీష్ యాదవ్, మాటూరి బాలయ్య,కొండే మహేందర్,కాసావు శ్రీనివాస్,జిన్నా మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల ఫైనల్ ఓటర్ జాబితా విడుదల చేసిన ఎంపీడీవో

**తుర్కపల్లి ,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీ ఎలక్షన్లో 2025 కు సంబంధించి తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీలోని 266 వార్డులకు ఎన్నికల నిర్వహణకై గ్రామపంచాయతీ ఫైనల్ ఓటర్ జాబితాను ఎంపీడీవో లెంకల గీతారెడ్డి మంగళవారం విడుదల చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నందు ఆమె మాట్లాడుతూ 266 పోలింగ్ స్టేషన్లో 27,977ఓటర్లు ఉన్నారని,అందులో పురుషులు13,846,మహిళలు14,131 మంది ఉన్నారని, తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీల్లో కూడా ఫైనల్ ఓటర్ లిస్ట్ విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దంతూరి వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ జె. వినోద్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అనంతరెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్, కార్యాలయ సిబ్బంది ఇమ్రాన్, ప్రసన్న పాల్గొన్నారు.

## దాతల సేవలు అభినందనీయం

**మోటకొండూర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**



మోటకొండూర్ దాతల సేవలు అభినందనీయమని ఎంఈఓ రఘురాంరెడ్డి స్థానిక ఎస్సై అశోక్ అన్నారు. మండలంలోని పీఎంశ్రీ పీ ఎస్ చాడ పాఠశాలలో చదివే విద్యార్థులకుస్పోర్ట్స్ యూనిఫామ్ ను పబ్బతి శ్రీనివాస్ రెడ్డి పాఠశాలలోని తరగతి గదులకు విద్యుత్ సౌకర్యాన్ని అనంతుల వెంకటరెడ్డి ఏర్పాటు చేశారు. దాతలను సన్మానించారు. మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి, స్థానిక ఎస్సై అశోక్ మాట్లా డుతూ పాఠశాల అభివృద్ధికి అన్నిరకాల సహాయ సహకారాలు అందించడం చాలా గొప్ప విషయం మని కొనియాడారు.ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్య మైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులే అన్ని రంగాల్లో రాణిస్తున్నారని,ఈసహాయ సహకారాలు అందించిన దాతలు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివినవారని గుర్తుచేశారు.కార్యక్రమంలో చాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాల గంగాధర్‌రెడ్డి,ప్రైమరీ హెచ్ ఎం కృష్ణవేణి,జక్కరోషి రెడ్డి,జక్కయాదిరెడ్డి ,మన్నెం నర్సిరెడ్డి జక్క దేవేందర్ రెడ్డి ,జక్కరామ్ రెడ్డి, పబ్బతి కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షనీయం

**తుర్కపల్లి,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం హర్షనీయమని కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్ గౌడ్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్యలు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని, దానిని ముఖ్యమంత్రి ఆమోదించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు.అనంతరం సంబరాలు నిర్వహించి స్వీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్,వర్కింగ్‌ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకని వెంకటేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు పనగట్ల సుదర్శన్‌గౌడ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సొన్నాయిల రఘు,యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, సీనియర్ నాయకులు ఎలగల వెంకటేశ్వర్లు,గడ్డమీది నిఖిల్‌గౌడ్ ,సోమల వెంకటేష్,మారగోని ప్రవీణ్, పవన్, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదానం చేపట్టిన నమిల కేదారి నరసమ్మ గౌడ్ దంపతులు

**రాజపేట సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**

రాజపేట మండల కేంద్రం చెందిన నమిల కేదారి నర్సమ్మ గౌడ్ దంపతులు మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 400 మంది విద్యార్థినీలకు నాలుగు బాత్రూములే



తుంగతుర్తి . సెప్టెంబర్ 2.ప్రభాతవార్త

తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో400 మంది విద్యార్థినీలకు నాలుగు బాత్రూంలే పనిచేయడంతో విద్యార్థినీలు నాన ఆవస్తలు పడుతున్నారని విషయం తెలుసుకున్న తహసిల్దార్ దయానందం మంగళవారం పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో 603 మంది విద్యార్థినీలు అడ్మిషన్ పొందగా 416 మంది విద్యార్థినీలు హాజరయ్యారు. గురుకులంలో 650 మంది విద్యార్థినీలకు 72 బాత్రూములు నిర్మాణం చేశారు .కానీ వాటిలో నాలుగు మాత్రమే పనిచేయుచున్నాయి. మిగిలినవన్నీ కూడా పనిచేయడం లేదు. దీంతో విద్యార్థులు నిత్యం అవస్థలు పడుతున్నారు. తహసిల్దార్ దయానందం పాఠశాలలో వంట గది , స్టోర్ రూమును పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తాజా కూరగాయలు వండి పెట్టాలని చూపించారు. అనంతరం గురుకులంలోని బాత్రూంలను పరిశీలించి శానిటరీ వ్యవస్థ బాగాలేదని వాటిని శుభ్రం చేయించాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపాలని ప్రిన్సిపాల్ అరుణశ్రీకి సూచించారు. తాత్కాలికంగా బాత్రూంలను సంపును క్లీన్ చేయించి విద్యార్థినీలకు ఉపయోగంగా ఉండేలా చూడాలని అన్నారు. శానిటరీ వ్యవస్థ బాగా లేక కొంతమంది విద్యార్థులు టి సి లు తీసుకొని బయటకు వెళ్ళిపోతున్నారని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ,అధ్యాపకులు ప్రార్ధన సమయానికి అందరూ తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ఆయనతోపాటుఆర్ఐ శ్రీనివాస్ ఉన్నారు.

# సూర్యాపేట వార్త



# బీసీ రిజర్వేషన్ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినందుకు హర్షం



తిరుమలగిరి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తిరుమలగిరి పట్టణంలోని మంగళవారం నాడు స్థానిక పూలే అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబాపూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రభుత్వానికి బీసీ కులాలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా కుల గణన, తో పాటు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని, రాష్ట్రవ్యాప్తమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వాలను కదిలించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల దేశంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనాభా లెక్కల్లో కులగణన చేస్తామని ప్రకటించడం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కులగనణ చేసి 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పించే బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టే విధంగా బీసీ సంఘాలు, కుల సంఘాలు కృషిచేసినాయని అన్నారు. వంగరి బ్రహ్మం, తుమ్మా చంద్రమోళి, కడెం లింగయ్య ఎల్లెంల యాదగిరి, చేను శ్రీనివాస్, పసునూరి శ్రీనివాస్, పులిమామిడి సోమయ్య, పులిమామిడి బిక్షం, ఈశ్వర చారి, చింతకింది సోమనారాయణ, గూడూరు వెంకన్న, ముద్దంగుల యాదగిరి, సుంకరి కిరణ్, పులిమాటి వెంకన్న, వంగరి సోమకృష్ణ, రూపాని వెంకన్న, పోదిల కృష్ణ, ముద్దంగుల రాజు, రాపని రమేష్, సంపంగి పరశురామ్, ముద్దంగుల రాములు, వంగరి కిషన్, వెంగలి మధు, మద్దూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం ను జరుపుకోవాలి

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:

ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం ను జరుపుకోవాలని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 45వ వార్డు గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం లంబోదరుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వారు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు నవరాత్రులు నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. మూడు వేల మందికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విఘ్నేశ్వరుని కి నవరాత్రులు పూజిస్తూ స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షి ంచారు. పోలీస్ శాఖ ఆదేశాల ప్రకారం నిమజ్జనం ను ప్రశాంతంగా నిర్వహించాలని చెప్పారు. విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమానికి వార్డు



నుంచి అత్యధికంగా మహిళలు, పెద్దలు, అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, గణేష్ నవరాత్రి యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు తల్లాడ ప్రసన్న, కుక్కడపు భిక్షం, కుక్కడపు కృష్ణ, కొప్పు సందీప్, ఉపేందర్, శంకర్, సాయి, వేణు, శివ, శ్రీకాంత్, కార్తీక్, ఉప్పి, తదితరులు పాల్గొన్నారు..

# మౌలిక సమస్యలు పరిష్కరించాలి

తిరుమలగిరి/నాగారం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త.



గ్రామాలలో నెలకొన్న మౌలిక సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని డి.కొత్తపల్లిగ్రామాలలో ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ నాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పోరు బాటలో భాగంగా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. ప్రభుత్వం రెండు సంవత్సరాల అవుతున్న గ్రామపంచాయతీకి ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజలు సమస్యలు చెబుదామనుకుంటే వినేవారు దిక్కులేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా దెబ్బతిన్న వరి పంటకు ఎకరాకు 20వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికి సంక్షేమపథకాలు



జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 02:(ప్రభాతవార్త ):.....

జాజిరెడ్డిగూడెం మండలం పర్సయపల్లి ఫంక్షన్ హాల్ లో వివిధ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల మరియు రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మందుల సామెల్ అధికారులతో కలిసి లబ్ధిదారులకు ఇండ్ల మరియు రేషన్ కార్డ్ ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికి సంక్షేమ పథకాలు అందించి కష్టాలు తీరుస్తామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తీర్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెల్లిందన్నారు.గత ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా కేవలం కమిషన్ అలవాటు పడి కాళేశ్వం ప్రాజెక్టును శనేశ్వరంగా మార్చరన్నారు. కల్వకుంట్ల కుటుంబం కమిషన్ల కుటుంబంగా మరి పదేండ్లలో ఒక్క రేషన్ కార్డ్ ఇవ్వాలనే బాధ్యత లేకుండా వారి స్వార్ధ కొరకు తెలంగాణను దివాళా తీయించి అప్పుల కుప్పగా మార్చారు అని తెలిపారు వేణుమాధవరావు హౌసింగ్ పీడీ సిద్దార్ధ, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, సింగిల్ విండో చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి జాజిరెడ్డిగూడెం తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఓ గోపి,ఆర్ ఐ వెంకటరెడ్డి,జాజిరెడ్డిగూడె,జీడీ వీరస్వామి, సామ అభిషేక్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భైరబోయిన సైదులు, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వేల్పుల రమేష్, జిల్లా నాయకులు గుడిపెల్లి మధుకర్ రెడ్డి, దిర్శనపు కృష్ణయ్య, కోమరి మల్లయ్య, సాయిని మనోహర్, మామిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడూ లబ్ధి పొందేలా చూడడం అందరి బాధ్యత

.కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్.

సూర్యాపేట, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:




తెలంగాణ క్రైస్తవ మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ మంగళవారం సూర్యాపేట జిల్లాకు విచ్చేసి, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్‌తో కలెక్టరేట్ సమావేశ మందిరములో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామ స్థాయికి చేరవేసి ప్రతి అర్హుడూ లబ్ధి పొందేలా చూడడం అందరి బాధ్యత అని. జిల్లాలో క్రైస్తవ మైనారిటీల ఆర్థిక, సామాజిక స్థితిని మెరుగుపరచడంలో పాస్టర్స్ అసోసియేషన్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ మైనారిటీల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు, ఋణ సౌకర్యాలు, శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వీటిని మరింత మంది లబ్ధిదారులు పొందేలా ప్రతి పాస్టర్ తమ సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, పాస్టర్స్, క్రైస్తవ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వినాయక నిమజ్జనం నిరాటంకంగా, ఆనందోత్సవాల మధ్య జరగాలి

కలెక్టర్ ఎం..హనుమంతరావు

*భువనగిరి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

వినాయక నిమజ్జనాన్ని భక్తులు ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు..మంగళవారం జిల్లా కేంద్రం భువనగిరి పట్టణ శివారులోని పెద్ద చెరువు వద్ద గణేశ్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.కలెక్టర్ మాట్లాడుతూ భక్తుల భద్రతే ప్రధాన ప్రాధాన్యంమని,చెరువులో నీటి మట్టం పెరగడంతో ఎలాంటి ప్రమాదం జరగకుండా భారీ కేడింగ్‌ను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిమజ్జనం కోసం క్రేన్లు, లైటింగ్, శానిటేషన్, త్రాగునీటి సదుపాయాలు, వైద్య సిబ్బంది, టాయిలెట్లు అన్నీ సిద్ధంగా ఉంచుతున్నమన్నారు.పోలీసు, ట్రాఫిక్, రెవెన్యూ, మత్యశాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు తమ విధుల్లో సమర్థవంతంగా పాల్గొంటారని చెప్పారు. విగ్రహాలను నిమజ్జనం కోసం



చెరువుకు తీసుకొచ్చే సమయంలో ఎలాంటి అవాంతరాలు రాకుండా భక్తులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిమజ్జనం అనంతరం బతుకమ్మ పండుగ దృష్ట్యా కూడా చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి వేడుక ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా చూసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దళితబంధు ఫ్రీజింగ్‌ను ఎత్తివేయాలి.

*మోత్కూర్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త*



:రెండో విడత దళితబంధు లబ్ధిదారుల ఖాతాలో ఉన్న నిధులపై విధించిన ఫ్రీజింగ్‌ను ఎత్తివేయాలని మోత్కూర్, అడ్డగూడూరు మండలాల లబ్ధిదారులు మంగళవారం మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం ద్వారా 254 మందిని అర్హులుగా గుర్తించి రూ.3లక్షలు తమ ఖాతాలో జమ చేసిందన్నారు. ఇట్టి నిధులు గ్రౌండింగ్ చేయాలని 2025 జనవరిలో కలెక్టర్ కు ఎస్సీ కార్పొరేషన్ ఎండీ ఆదేశాలు జారీచేసిన విడుదల చేయడం లేదని లబ్ధిదారులు వాపోయారు. పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీని కలిసిన ఎలాంటి స్పందన లేదన్నారు. ఇప్పటికైనా నిధుల విడుదలకు సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెడుపెల్లి రఘుపతి, కూరెళ్ల రమేష్, మందుల కిరణ్, రుద్రపెల్లి, జిల్లా శివాజీ, కడియం స్వామి, కడియం నాగయ్య, తలపాక మహేష్, దర్శనాల మహేందర్, ఇటికాల ఆంజనేయులు, శ్రీకాంత్ పరశురాములు, సందీప్ వెంకన్న భాష తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గడ్డం నాగరాజు

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:*



జాతీయ మానవ హక్కుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరు(ఎం) మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన గడ్డం నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు యేల్లంల శ్రీధర్‌రెడ్డి మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు మహ్మద్ యాసీన్‌కి, రాష్ట్ర అధ్యక్షుడు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా గణనాథుడి నిమజ్జన వేడుకలు

*బీబీనగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*



:మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో రాజీవ్ గాంధీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 33వ వార్షికోత్సవం సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనం కార్యక్రమం సందర్భంగా జరిగిన లడ్డు వేలంపాటలో గ్రామానికి చెందిన బండారి రవితేజ గౌడ్ ఒక లక్ష 60 వేల రూపాయలకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పిర్జాదిగూడ మాజీ కార్పొరేటర్ కులతూరు మహేష్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి ఆగమయ్య గౌడ్, సుర్వి బసవరాజు గౌడ్, బండారి శంకర్ గౌడ్,గుంటిమీది అశోక్, రావుల నవీన్, మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, సుర్వి జంగయ్య గౌడ్, బండారి భాస్కర్ గౌడ్, యూత్ సభ్యులు బండారి ఆనంద్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, జీకే లింగస్వామి, బుయ్యా సత్యనారాయణ, దొంతి రెడ్డి, అభిలాష్ రెడ్డి, విక్రమ్, బుయ్యా బిక్షపతి, జీకే సురేష్, సిద్దార్థ, అంబటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:*



దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, ఎగిరి యాదగిరి, తాజా మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కట్టెకోల హనుమంతు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎలగందుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తర్ల అనిల్, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎద్దు వెంకన్న, గుండెగాని ఐలయ్య, నాగం లక్ష్మారెడ్డి, లోడి రాములు, రంగ స్వామి, కోరే మల్లేష్, బొంత అంజయ్య, కానుకుంట్ల యాదగిరి, ఉగ్గె నరేష్, కూరెళ్ళ అనిల్, వెలమకన్నె స్వామి, తవిటి వెంకన్న, పరకాల భాస్కర్, బుడిద శేఖర్, రంగ పరుషరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:*



కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణను కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి అప్పగించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపు మేరకు పార్టీ శ్రేణులు మంగళవారం మండల కేంద్రంలో రాయగిరి మోత్కూర్ ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చందర్ గౌడ్ మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని అసత్య ఆరోపణలు చేస్తూ సిబిఐకి అప్పగించి కెసిఆర్ పై కేసులు పెట్టాలని చూస్తే ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కనీసం రైతులకు యూరియా ఇవ్వలేని దుర్మార్గమైన పాలన రేవంత్ రెడ్డి పాలన అని అన్నారు. పరిపాలన చేతకాని దద్దమ్మ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరే బిక్షపతి, బీసు ధనలక్ష్మి ॠ, మామిడి శ్రీనివాస్ రెడ్డి, గజ్జెల్లి శంకర్, అబ్బ సాయిలు, బూడిద రాములు, కోడిమ్యాల యాదగిరిగౌడ్, సోలిపురం అరుణ, అజీముద్దీన్, కాలే మల్లేశం నాయిని నరసింహారెడ్డి, శశికళ, ఎలగందుల విజయ్, దుంప పరుశురాం, మచ్చ నగేష్, పరుశరాములు, వెంకట్ రెడ్డి, రంగ సత్యనారాయణ, నాతి స్వామి, నాతి రాజు, మజ్జిగ రాంబాబు, మాద సత్తయ్య, గట్టు శంకర్ బూడిద వెంకన్న, కొమ్మరాజుల శ్రీను, లోడి మధు, గట్టు విశాల్, రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జనసురక్ష బీమా పథకాలపై అవగాహన తుక్కాపురంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో శిబిరం

*భువనగిరి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

భువనగిరి మండలంలోని తుక్కాపురం గ్రామంలో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం జనసురక్ష బీమా పథకాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు ప్రధాన కార్యాలయం జనరల్ మేనేజర్ రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సాధారణ ప్రజల ఆర్థిక భద్రత కోసం పలు సంక్షేమ పథకాలను అందుబాటులోకి తెచ్చిందని, వీటిని ప్రతిఒక్కరూఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రధానమంత్రి జనధన్ యోజన ద్వారా ప్రతి కుటుంబానికి బ్యాంకు ఖాతా,ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా తక్కువ ప్రీమియంతో జీవిత బీమా,అలాగే ప్రస్తుత ఖాతాల రీకేవైసీ అవసరం, ప్రజలు సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాల్సిన అంశాలపై ప్రత్యేక సూచనలు చేశారు.సదస్సులో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పథకాలపై వివరాలు తెలుసుకున్నారు. బ్యాంకు సిబ్బంది, సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ సిబ్బంది సహకారంతో వేర్వేరు కౌంటర్ల ద్వారా పథకాల నమోదు చేపట్టారు. జనరల్ మేనేజర్ రమణమూర్తి గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి, బ్యాంకింగ్ సదుపాయాల లభ్యత, ఖాతాల వినియోగం, డిపాజిట్ సేవలు, రుణాలపై ప్రజల సమస్యలను ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు హన్మకొండ రీజినల్ మేనేజర్ శాంతి కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివరామకృష్ణ, భువనగిరి మండల ఏపీఎం మల్లేశం, తుక్కాపురం గ్రామ కార్యదర్శి లోకేష్, కెనరా బ్యాంకు భువనగిరి శాఖ చీఫ్ మేనేజర్ మిథిన్ రాజ్ ,సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి టీఎల్ఎం మేళా దోహదం

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:*



టీఎల్ఎం మేళా విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఎంపీడీవో జే. రాములు నాయక్ పేర్కొన్నారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు సంబంధించిన టీఎల్ఎం (బోధన అభ్యాసన సామాగ్రి) మేళాను మండల వనరుల కేంద్రం ఆత్మకూరు(ఎం) నందు మండల అబివృద్ధి అధికారి జే.రాములు నాయక్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బోధన అభ్యాసన సామాగ్రి ద్వార విద్యార్థులు చూసి తెలుసుకోవడం ద్వార నేర్చుకున్న విషయం ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారని అన్నారు. టీఎల్ఎం మేళాను ఉద్దేశించి మండల విద్యాధికారి కే.మహాదేవ రెడ్డి మాట్లాడుతూ...బహుళ తరగతి బోధనలో ఉపాధ్యాయులకు బోదించడం సులువుగా ఉంటుందని, విద్యార్థులు చక్కగా నేర్చుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రదానోపాధ్యయులు కే.శ్రీనివాస్ రావు, ఏ.వెంకట్ రెడ్డి, పి.వెంకట్ రామ్ రెడ్డి, యం.రత్నమాల, ఏ.ధనలక్ష్మి ॠ ఆర్పిలు చిత్తరంజన్, రామకృష్ణ, శ్రీను, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి జిల్లా యంత్రాంగం సర్వసిద్ధంగా ఉన్నది

.గణేష్ నిమజ్జనానికి 1500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు.

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, ఎస్పీ నరసింహ.

సూర్యాపేట, సెప్టెంబర్ 02, (ప్రభాతవార్త):

జిల్లాలో ఈనెల 5,6 తారీఖులలో జరిగే గణేష్ నిమజ్జనానికి పటిష్టమైన ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గణేష్ నిమజ్జనం చేయు సద్దుల చెరువును పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో నిమజ్జనం సంబంధించి ఆర్డీఓ, డీఎస్పీ, మున్సిపల్ కమిషనర్ అన్ని శాఖల వారితో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేయించాలని. మరల వేరే దారిలో వెళ్లాలని కలెక్టర్ అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 3200 విగ్రహాలు ఉన్నాయని, వీటిని నిమజ్జనం చేయుటకు గాను 1500 మంది పోలీసులను బందోబస్తు కొరకు వినియోగిస్తున్నామని , ప్రజలకు



మహిళలకు, వృద్ధులకు, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, విగ్రహాలను త్రాగునీటికి ఉపయోగించే పాలేరు రిజర్వాయర్లో, సాగర్ కెనాల్ లో నిమజ్జనం చేయరాదని, ఎక్కడైతే నిమజ్జనానికి ఏర్పాటు చేసామో అక్కడ మాత్రమే నిమజ్జనం చేయాలని వేరే ప్రదేశంలో, మూసి రిజర్వాయర్ లో కూడా నిమజ్జనం చేయరాదని ఆలా చేస్తే భద్రత పరంగా ఇబ్బందులు ఎదురవుతాయని, నిమజ్జనం జరిగే 5,6 తారీఖులలో ఉదయం తొందరగా విగ్రహాలను నిమజ్జనానికి తీసుకొని వచ్చి సూర్యుడు అస్తమించే లోపు నిమజ్జనం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, మత్స్య ఇరిగేషన్, ఫైర్ శాఖల అధికారులు, ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనాన్ని సజావుగా నిర్వహించాలి

సూర్యాపేట, సెప్టెంబర్ 02, (ప్రభాతవార్త):

అన్నిచోట్ల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఎవరూ నీళ్లలో పడిపోకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని,గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, అవసరమైనంత వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని, హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్కులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ,కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అంబులెన్స్, ఫైర్ ఇంజన్లు, కూడా ఏర్పాటు చేయాలని. కలెక్టర్ తేజ లాల్ పవర్ అన్నారు.సూర్యాపేటలోని సద్దుల చెరువు, రత్నాపురం, కోదాడలో పెద్ద చెరువు, హుజూర్ నగర్ లో మఠంపల్లి, చింతలపాలెం ఘాటు, నేరేడుచర్ల, పాలకీడు ,ఘాట్ల వద్ద నిమజ్జనం జరిగే అవకాశం ఉందని ,ఈ నెల 4, 5, 6వ తేదీలలో నిమజ్జనానికి వినాయక విగ్రహాలు వస్తాయని ఆర్డీవోలు జిల్లా కలెక్టర్ కు




వివరించగా, స్పష్టమైన తేదీలను సంబంధిత ఆర్గనైజేషన్ల ద్వారా సేకరించి దానికి తగ్గట్టుగా ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపశ్రుతి చోటు చేసుకోకుండా ఆయా శాఖలు వారికి సంబంధించిన విధులు జాగ్రత్తగా నిర్వహించాలని, ముఖ్యంగా పోలీస్ బందోబస్తు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్, ఫిషరీస్, విద్యుత్ తదితర శాఖలు ముందే క్షేత్రస్థాయిలో పర్యటించి రూట్ మ్యాప్ రూపొందించి దాని ప్రకారం చర్య తీసుకోవాలన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవాలి

తిరుమలగిరి సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన తిరుమలగిరి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరై మొదటిగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి లో కాంగ్రెస్ పార్టీ కాంచుకోట అని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపించారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నెహ్రూ కట్టిన నాగార్జున సాగర్ ఇంతవరకు చెక్కు



చెదరలేదని కానీ కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అప్పుడే కూలిపోయిందని ఏద్దేవా చేశారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు దోచుకున్న బిఆర్ ఎస్ ప్రభుత్వం కుని చేశారని ఆయన తెలన్నారు. రాష్ట్ర నికి సీబీఐ ని రాకుండా చేసిన కేసీఆర్ ఇప్పుడు అదే సిబిఐ ఎంక్వయిరీకి ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

# విఘ్నాలు తొలగి అందరికీ శుభాలు కలగాలి

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 02, (ప్రభాతవార్త):



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 27వ వార్డు కస్తూరి బజార్ నందు అడ్డ యూత్ కమిటీ ఆధ్వర్యంలో బైరు దుర్గయ్య అధ్యక్షతన అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల మతాలకు సకల విఘ్నాలకు అధిపతి అయిన గణనాధుని పూజించడం చేత అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అడ్డా యూత్ సభ్యులు కౌన్సిలర్ శబరి, తాహెర్ భాష, చింటూ, వినయ్, ప్రదీప్, నాగరాజు, ఉదయ్, శ్రీకాంత్, శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

మోతె, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)..

కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని మాజీ ఎంపీ, బిఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మోతె మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకోలో పాల్గొని మాట్లాడారు.కెసిఆర్ నాయకత్వంలో కాళేశ్వరం నీటితో ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత 20 నెలలుగా రైతులను నీళ్లకు, యూరియాకు దూరం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టును సిబిఐకి అప్పగించడం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. అప్రజాస్వామిక ఆలోచనలను వెంటనే విరమించుకోవాలని, లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వై. వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, యుగంధర్ రెడ్డి, మద్ది మధుసూదన్, పల్స మల్సూర్, పిట్టల నాగేష్ ,పగడాల వెంకటరెడ్డి, గాంధీ,వెంకటేష్, సజ్జా నాయక్, సుధాకర్, విద్యార్థి, యువజన విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తిరుమలగిరి మండల స్థాయి ఎస్. జి.ఫ్, అండర్14 అండర్17 క్రీడలు ప్రారంభం

తిరుమలగిరి సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త).



తిరుమలగిరి మండల స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14 మరియు అండర్ 17 బాలురు మరియు బాలికల కబడ్డీ వాలీబాల్ కోకో క్రీడోత్సవాలు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల స్థాయి క్రీడోత్సవాలు మండల విద్యాధికారి శాంతయ్య మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ కోకో వాలీబాల్ ఆటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుంది. ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి దామర శ్రీనివాస్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పద్మావతి, వ్యాయామ ఉపాధ్యాయులు అంబేద్కర్, మహేష్, రజినికుమారి,రాజీవ్, వెంకన్న, సోమన్న,వీరమల్లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



తుంగతుర్తి, సెప్టెంబర్ 2,(ప్రభాతవార్త).

వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కుమ్మరి బజారులో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని, ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో గుడు పూరి శ్రీనివాసరావు. గోపారపు సత్యనారాయణ, ఉప్పుల లింగయ్య, అంబటిరాములు, మల్లె పాకసుధాకర్, మల్లేష్,భక్తులు పాల్గొన్నారు.

# తుది ఓటర్ల జాబితా మరియు పోలింగ్ కేంద్రాల ప్రచురణ



జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 02:(ప్రభాత వార్త)

జాజిరెడ్డిగూడెం మండల ప్రజా పరిషత్ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ తుది ఓటర్ల జాబితాలు మరియు పోలింగ్ కేంద్రములు పబ్లిష్ చేయడం జరిగింది. కావున ప్రజలు, వివిధ పార్టీల నాయకులు వారి పేరును మరియు పోలింగ్ కేంద్రాన్ని సరి చూసుకోవాలని ఎంపీడీవో గోపి పత్రిక ప్రకటనలో తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సూపరిండెంట్ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ నర్సింహరాజు,జూనియర్ అసిస్టెంట్ శిల్పిక, కార్యాలయ సిబ్బంది,కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కాలనీలో ఆది దేవునికి ప్రత్యేక పూజలు

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 02: (ప్రభాత వార్త

అర్వపల్లి గ్రామంలోని జర్నలిస్ట్ కాలనీలో ప్రతిష్టించిన వినాయకుడికి నాగరాజు కిరాణ !!జనరల్ మర్చంట్ ఆవుల నాగరాజు శిరీష దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు నివేదించి భక్తి శ్రద్ధలతో వారి కోరికలు నెరవేర్చాలని ఆ గణనా దున్నీ వేడుకున్నారు.పూజ అనంతరం భక్తులకు కమిటీ సభ్యులకు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పూజారి రాజు, కమిటీ సభ్యులు కుంభం మధుసూదన్,కె. సతీష్, కోటి ప్రసాద్, వనం యశోద భారతమ్మ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలి

కలెక్టర్ ఎం.హనుమంతరావు



*భువనగిరి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:*

ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు. మంగళవారం ఆయ భువనగిరి మండలంలోని అనాజీపురం గ్రామ పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రతి పల్లె దవాఖానలో వైద్యులు, సిబ్బంది సమయానికి అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని,గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచుకోవాలంటే ప్రతిఒక్కరూ కర్తవ్యబద్ధంగా పనిచేయాలని సూచించారు.తనిఖీ సందర్భంగా అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎన్ని సిబ్బంది విధుల్లో ఉన్నారో, ఎవరెవరు హాజరు కాలేదో తెలుసుకున్నారు. రోజూ ఆసుపత్రి ఓపికి వచ్చే రోగుల వివరాలు కూడా అడిగి తెలుసుకున్నారు. గత నెలలో ఈ పరిధిలో జరిగిన ప్రసవాల సంఖ్యలో ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగాయో, ఎన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగాయో పరిశీలించారు. ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రసవం జరిగిన మహిళతో ఫోన్‌లో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లడం వలన అనవసర ఖర్చు అవుతుందని గుర్తుంచుకోవాలని సూచించారు.తర్వాత పంచాయతీ సెక్రటరీతో మాట్లాడుతూ గ్రామ పారిశుధ్య కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీరు నిలిచిన ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేశారా? దోమలు విస్తరించకుండా ఫాగింగ్ చేపట్టారా? అని వివరాలు సేకరించారు.అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించి టీచర్‌ను ప్రశ్నించారు. రోజూ ఎంతమంది పిల్లలు అంగన్‌వాడీకి వస్తున్నారో, ఎంతమంది గర్భిణులు, బాలింతలు హాజరవుతున్నారో తెలుసుకున్నారు. అందరికీ పాలు, గుడ్డు, భోజనం సక్రమంగా అందుతున్నాయా అని కూడా పరిశీలించారు.గ్రామంలో కొత్తగా ఓటర్ల నమోదు, మరణించిన వారి ఓట్ల తొలగింపు, కొత్త ఓటర్ల జాబితా విడుదలపై సంబంధిత అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దాలి

*భువనగిరి, సెప్టెంబర్ 2ప్రభాతవార్త:*

విద్యార్థుల భవిష్యత్తు సురక్షి తంగా తీర్చిదిద్దాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ఏ.భాస్కరరావు అధ్యక్షతన సంక్షేమ హాస్టల్స్ ప్రిన్సిపల్స్, వార్డెన్స్, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి శ్యాంసుందర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పి.సాహితీ, డి.ఆర్.డీ.ఓ నాగిరెడ్డి, జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ పి.స్వాతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కేజీబీవీ, టిజీఎంఎస్ సంక్షేమ హాస్టల్స్‌లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడం మనందరి బాధ్యత నని, తల్లిదండ్రులు తమ పిల్లలను నమ్మకంతో మనకు అప్పగిస్తున్నారన్నారు.. వారి ఆరోగ్యం, చదువు, సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలిని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని, బోధనలో ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పడం కాకుండా, విద్యార్థులు అర్థం చేసుకునే విధంగా పద్ధతులు పాటించాలని సూచించారు.హాస్టల్స్‌లో వడ్డించే ఆహారం పరిశుభ్రంగా ఉండాలని, వంటలో



ఉపయోగించే ముడి సరుకులు, కూరగాయలు నాణ్యత కలిగినవే వాడాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఎలాంటి రాజీ పడకూడదని, పాఠశాలలు, హాస్టల్స్‌లో శుభ్రతపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ జరగాలని భాస్కరరావు తెలిపారు.జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ పి.స్వాతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇందులో వసతి గృహాల్లో పాటించవలసిన ఆహార పరిశుభ్రతా ప్రమాణాలు, నాణ్యమైన పదార్థాల వినియోగం, వంట చేసే సమయంలో తప్పక పాటించవలసిన జాగ్రత్తలు వంటి అంశాలను వివరించారు.అలాగే విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని నాణ్యతా పరీక్షల అనంతరం మాత్రమే వడ్డించాలని, తాగునీటి సదుపాయాలు తప్పనిసరిగా ఫిల్టరింగ్ పద్ధతిలో ఉండాలని సూచించారు.

## ముడుపులు ముడితేనే పని లేదంటే నెలలు గడవాల్సిందే

రేషన్ కార్డుల జారీ చేయటంలో అలసత్వం

సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న దరఖాస్తు దారుడు



*తిరుమలగిరి/నాగారం సెప్టెంబర్ 02*

ఎన్నో ఏండ్లుగా నూతన రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల కోసం చేపట్టిన ఉచిత రేషన్ కార్డుల పంపిణీ చేపట్టి పేద ప్రజల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతటానిరంతర రేషన్ కార్డుల ప్రక్రియ కొనసాగిస్తుండగా సూర్యాపేట జిల్లా నాగారం మండలం తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు ఈ పథకాన్ని నీరుగారుస్తున్నారు.మంజూరు కానీ రేషన్ కార్డు దరఖాస్తు దారులు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లగా ఎన్ని సార్లు వెళ్ళిన రేషన్ కార్డు ప్రక్రియ చేపట్టే అధికారిని తలుపులు ఎప్పుడూ వేసే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం రోజున నాగారం గ్రామానికి చెందిన రేషన్ కార్డు దరఖాస్తు దారుడు తహసిల్దార్ కార్యాలయానికి 12.45 నిమిషాలకు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లగా మూసి ఉన్న తలుపులు దర్శనమిచ్చాయని బాధితుడు వాపోయాడు.కాసేపు వేచి ఉండి అధికారులను రేషన్ కార్డు విషయమై తలుపులు తీయమని ప్రశ్నించగా దరఖాస్తుదారునిపై అధికారులు దురుసుగా మాట్లాడుతూ కలెక్టర్ కి చెప్పుకోండి మాకేం భయం అంటూ దరఖాస్తుదారుని పై విరుచుకుపడడంతో ఏమిచేయాలో తోచక దరఖాస్తుదారుడు న్యాయం చేయాలని మీడియాను ఆశ్రయించారు.అనంతరం తనకు జరిగిన విషయం వివిధ గ్రామాల మాధ్యమాల గ్రూపు లలో(సోషల్ మీడియాలో)వైరల్ చేశాడు.రేషన్ కార్డుల సెక్షన్ చూస్తున్న జూనియర్ అసిస్టెంట్ కి డిప్యూటి తాహసిల్దార్ అండదండలు మెండుగా ఉండటం తో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపించారు. ఇప్పటికైన తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సర్టిఫికెట్ ల జారీల అలస్తం పై ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.కుల,ఆదాయ,కుటుంబ నిర్ధారణ ధృవీకరణ పత్రాలకు పైసా వసూల్‌కుల,ఆదాయ,కుటుంబ నిర్ధారణ ధృవీకరణ పత్రాలకు పైసా వసూల్ చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.నెలలు గడుస్తున్న దరఖాస్తులు ముందుకు కదలడం లేదనిపైసా ఇస్తేనే పని చేస్తున్నారని లేదంటే దరఖాస్తులు పక్కకు పడాల్సిందే అని ఆరోపణలు ఉన్నాయి.గతంలో కూడా ఇదే కార్యాలయంలో గణాంకాల అధికారి కుటుంబ,జనన,మరణ ధృవీకరణ పత్రాల జారీ చేయడంలో ముడుపులు తీసుకుంటున్నారు అని ప్రజల నుండి పలు ఆరోపణలు రావడంతో ఆ శాఖ నిర్వహిస్తున్న అధికారిని ఆర్ డి వో కార్యాలయానికి బదిలీ చేశారు.అయినప్పటికి తహసిల్దార్ కార్యాలయంలో అధికారుల తీరు మారడం లేదని ప్రజలు,దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు.

# ఆశా వర్కర్స్ కు కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలి.

.ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ.

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:*



ఆశా వర్కర్స్ కు కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలని బి ర్ టి యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు,ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ నగర్, గిరినగర్ అర్బన్ హాస్పిటల్ ముందు ఆశా వర్కర్స్ ఆందోళన చేశారు కనీస వేతనం 20 వేల రూపాయలు పెంచాలని ధర్నా చేసి వైద్యాధికారికి ఆశా వర్కర్లు మెమోరాండం అందజేశారు.అనంతరం బి ర్ టి యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ఆశ వర్కర్స్ కు 18వేల రూపాయలు వేతనం ఇస్తామని ఎన్నికల మ్యానిపేస్టోలో పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత కల్పించి అధికారుల వేధింపులు ఆపాలని ఏపి ప్రభుత్వం ఇచ్చిన ప్రకారం ఆరోగ్య బీమా,ప్రమాద భీమా,ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షలు ఇవ్వాలని, ఆశా చనిపోతే మట్టి ఖర్చులకు ముప్పై వేలు ఇవ్వాలని, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అయిదు లక్షలు ఇవ్వాలని, అర్హులైన ఆశాలకు వెయిటేజీ ఇచ్చి ఏఎన్ఎం పోస్టుల్లో భర్తీ చేయాలని, ఆశా వర్కర్స్ కు 6 నెలల వరకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ఫిక్సడ్ వేతనం నిర్ణయ్నిచాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ సూర్యాపేట పట్టణ అధ్యక్షురాలు జి. సక్కుబాయి,నాగలక్షి ్మ, వెంకటరమణ,ఉమ,విజయలక్షి ్మ, రెహానా, పర్వీన్, మరియమ్మ, బైనాబాయి, నవ్య,వసంత, కవిత, బుజ్జి నాగపూర్ణిమ,ఉమా నాగమణి, సైదమ్మ,రజిత,సునీత శైలజ, పారిజాత,భవాని తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

యజమానులు నిర్మాణాలు తొలగించి సహకరించాలి

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*



జడ్చర్లకోదాడ హైవె విస్తరణ పనులు వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి రోడ్డు విస్తరణ కోసం చేసిన గుర్తు లను (మార్క్) పరిశీలించిన ఎమ్మెల్యే పలువురు భవన యజమానులను నష్టపరిహారం సొమ్ము అందిందా లేదా అన్న విషయం స్వయంగా అడిగితెలుసుకున్నారుభవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టిన రోడ్డు విస్తరణలో నష్ట పరిహారం సొమ్ము దక్కిన యజమానులు తమ నిర్మాణాలు తొలగించి సహకరించాలని కోరారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఎదుట అంబేద్కర్ భవనము కోసం గుర్తించిన స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ పౌంటైన్ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ నష్ట పరిహారం పొందిన భవనాల యజమానులు ఆర్ అండ్ బీ నిబంధనల మేరకు భవనాలు తొలగించడంతో పాటు మున్సిపల్ శాఖ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ వదిలి కొత్త నిర్మాణాలు చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 33 కోట్ల మేరకు లబ్ధిదారులకు నష్ట పరిహారం అందజేశామని, వారసత్వ వివాదాల కారణంగా మరో 6 కోట్ల మేరకు చెల్లింపులు జరపాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ ఐ ఠాకూర్ రామక్రిష్ణ, కత్తి శ్రీనివాస్ రెడ్డి, సర్వేయర్ ఖదిర్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉపాధి హామీ, స్వచ్ఛ భారత్ పనులపై సమీక్షా సమావేశం

*భువనగిరి ,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :*

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల ప్రహరీ గోడలు నిర్మాణ పనులు, వాటర్‌షెడ్ పథకం అమలు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) పరిధిలో జరుగుతున్న మరుగుదొడ్లు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్సులు వంటి పనులపై విస్తృత సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఏ.భాస్కర్ రావు మాట్లాడుతూజిల్లాకు ఉపాధి హామీ నిధుల కింద మెటీరియల్ కంపోనెంట్ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.27 కోట్ల విలువైన పనులను మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ పనులు గ్రామీణాభివృద్ధి కి కీలకమని గుర్తించి, డిసెంబర్ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రహరీ గోడలు, అంగన్వాడీ భవనాలు, పంచాయతీ కార్యాలయాలు గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులుగా ఉపయోగపడతాయి" అన్నారు..జిల్లా



గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి. నాగిరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ)లో భాగంగా:వ్యక్తిగత మరుగుదొడ్లు,కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్సులు,ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్లు,కమ్యూనిటీ సోక్‌పిట్లు,సెగ్రిగేషన్ షెడ్లు వంటి నిర్మాణాలపై పురోగతిని సమీక్షి ంచారు.సమీక్షా సమావేశంలో పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలచందర్, డీపీఓ విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు పీడీ సురేష్, మండల అభివృద్ధి అధికారులు ,పంచాయతీ రాజ్ ఏ ఇలు, మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారికి ఎరువుల కొరత గురించి బహిరంగ లేఖ

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 02:(ప్రభాత వార్త) :*

జాజిరెడ్డిగూడెం మండలంలోని రైతంగాం ఎరువుల గురుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనిఆవేదన వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మందుల సామెల్ కీ సి. పి. యమ్. మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ బహిరంగ లేఖ రాశారు.. ఈ లేఖలో ఇంకా నెల రోజుల్లో పంట చేతికి వచ్చే దశకి వస్తున్నా ఇప్పటికి ఎరువుల కోసం పడిగాపులు కాస్తున్న రైతులను పట్టించుకోని ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తున్నారని రైతు ఏడిపించిన ఎ ప్రభుత్వం మనుగడ సాధించాలేదన్నారు.రాష్ట్ర రైతంగానికి ఎలాంటి కొరత లేకుండా సకాలంలో యూరియ మరియు పురుగుల మందులు అందించాలని డిమాండ్ చేశారు.ఇలాగే కొనసాగితే .ఇబ్బంది పడుతున్న రైతుల గోస ప్రభుత్వానికి తగలక తప్పదు ఎన్నిసార్లు చెప్పినా దున్నపోతుపై వర్షం పడ్డట్టు మాకు చెవులు లేవు అన్నట్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతన్నల గురించి పట్టించుకోకపోవడం చాలా బాధాకరం. రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చినా వ్యవసాయం బాగుపడ్డట్టు చరిత్రలో లేదని రైతన్నలు ఆవేదం వ్యక్తం చేశారు. గొప్పగా ఉపన్యాసాలు చెబుతున్న ఎమ్మెల్యే మందల సామేలు గారు కి రైతుల గోస తెలియదా. ఇలాగే కొనసాగితే రాబోయే భవిష్యత్తు ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన మూల్యం చెల్లిస్తామని రైతన్నలు హెచ్చరిస్తున్నారు.ఏ ఊరిలో రైతును కదిలించిన కన్నీటితో కుమిలిపోతూ మా రైతుల శాపం ఈ ప్రభుత్వానికి తగలక తప్పదని రైతుల గోస తగిలి ఈ ప్రభుత్వం కూలిపోక తప్పదని ఆవేదం వ్యక్తం చేస్తున్న రైతన్నలను వెంటనే ఆదుకోకపోతే కచ్చితంగా గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# సీసీలకు ఘనంగా వీడ్కోలు..



మోతె, సెప్టెంబర్ 2 (ప్రభాత వార్త) : మోతె మండల కేంద్రంలోని మహిళా స్త్రీశక్తి భవనంలో మంగళవారం ఇందిరా క్రాంతి పథకం సీసీలకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం మంజుల మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు మోతె మండలానికి చెందిన సీసీ శ్రీనివాస్ నడిగూడెం మండలానికి, సీసీ రామకృష్ణ అనంతగిరి మండలానికి బదిలీ అయ్యారని తెలిపారు. తదుపరి మండల సమాఖ్య సిబ్బంది, విఓఏలు బదిలీ అయిన సీసీలకు బొకేలు అందించి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య సిబ్బంది, విఓఏలు మరియు పలువురు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 02:(ప్రభాతవార్త) జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం జడ్. పి. ఎచ్. యస్.. లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యులు కుంభం ప్రభాకర్ మరియు ఉపాధ్యుని ఉపాధ్యయులు పిల్లలకు పర్యావరణ పరిరక్షణ గురుంచి అవగాహన కల్పించి పాఠశాల ఆవరణలో చెట్లు నాటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుంభం ప్రభాకర్, ఉపా ధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్ఆర్.



*.మోతె.. సెప్టెంబర్ 2 ప్రభాత వార్త.*

.అభివృద్ధి,సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్ఆర్ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సిరికొండ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలకు హాజరై వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వై ఎస్ ఆర్ హయాంలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. ఆరోగ్యశ్రీ, 108, 104, అర్హులందరికీ ఇళ్ళు, ఉచిత విద్యుత్,రుణ మాఫీ,ఫీజు రియంబర్స్మెంట్, తదితర ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**సీపీఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**

*మాడుగులపల్లి, సెప్టెంబర్ 02ప్రభాత వార్త*



ప్రజా సమస్యల పరిష్కారం లో ప్రభుత్వం విఫలమైందని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి 28 గ్రామ పంచాయతీలలో సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకొని ఆ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం, సమస్యల పరిష్కారానికి డిప్యుటీ తహసీల్దార్ కత్తుల సైదులు కు వినతిపత్రం అందచేశారు, మండలం ఏర్పడి 8 సంవత్సరాల పూర్తయినా మండల కేంద్రంలో, ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు నిర్మించకపోవడం విచార కరమని,ఏ గ్రామాన చూసిన త్రాగునీటి సమస్య లో వోల్టేజ్ విద్యుత్ సమస్య మురుగు కాలువల సమస్య తీవ్రంగా ఉన్నది అలాగే కొన్ని గ్రామాలలో కనీసం కోతుల బెడదను ఎవరు పట్టించు కోవడం లేదని ,మాడుగుల పల్లి మండల రైతాంగానికి సాగునీరు, ఎస్ఎల్బీసీ డి40 కాలువ ద్వారా, మూసి కుడికాలువ ద్వారా మండలంలోని రైతాంగానికి సాగునీరు అందించాలని,ఈ రెండు కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని, నూతన పెన్షన్లు మంజూరు చేయాలనీ, కోరారు. కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక రెడ్డి పుల్లెముల శ్రీకర్, తదితరులున్నారు.

# చిన్నరావులపల్లి పాఠశాలకు షోర్టబుల్ మైక్ బహూకరణ

*బీబీనగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:*



మండలంలోని చిన్నరావులపల్లి ప్రాథమిక పాఠశాలకు స్థానిక విద్యావేత్త మణిపాల్ రెడ్డి ప్రొద్బలం తో అసోసియేట్ ప్రొఫెసర్ రచన 12 వేల విలువ గల హైపవర్ షోర్టబుల్ మైక్ ను మంగళవారం ఎంఈఓ సురేష్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాలకు బహుకరించారు. సహకరించిన ఉపాధ్యాయులను ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిఎచ్ఎం విష్ణు వాసు రెడ్డి, పాఠశాల 2చెర్మన్ జంగమ్మ, ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి, ఉపాధ్యాయులు ఆరుణ తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ ఎంపీఓగా వినూత్నరెడ్డి

*బీబీనగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

:బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయ ఎంపీఓగా వినూత్న రెడ్డి మంగళవారం బాధితుల స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీఓ మజీద్ పై ఆరోపణలు రావడంతో నిధులనుంచి పక్కకు తప్పించగా ఆయన స్థానంలో మేడ్చల్ జిల్లా నుండి వినూత్న రెడ్డి బదిలీపై వచ్చారు.

# ఈనెల ఐదున గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాల పంపిణీ

*భువనగిరి ,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సెప్టెంబర్ 5, 2025న మధ్యాహ్నం 4 గంటలకు హైటెక్స్, మాదాపూర్‌లో గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలను అందించనున్నారు. ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది.ఈ మేరకు, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాల్నయ హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా అధికారుల్ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పలు విభాగాల్లో అధికారులను నియమించారు. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 203 క్లస్టర్లు ఉండగా వాటి పరిధిలో 145 మంది జిపిఓలు ఈనెల ఐదున రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామకం పత్రాలు అందుకొని ఉన్నారు వాస్తవంగా మార్చి 29న నిర్వహించిన మొదటి విడత జిపిఓ రాత పరీక్షలు కొంతమంది ఉత్తీర్ణత సాధించగా జులై 27న మరో విడత రాత పరీక్ష నిర్వహించడంతో యాదాద్రి జిల్లాలో గ్రామ పాలన అధికారులుగా 145 మంది అర్హత సాధించారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ సమస్యల పరిష్కారాన్ని నిమిత్తం మరోసారి ధరణి భూమి పోర్టల్ స్థానంలో నూతనంగా భూభారతి పోర్టల్ ను ప్రారంభించడంతోపాటు తిరిగి గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించేందుకు గ్రామ పాలన అధికారుల వ్యవస్థకు పచ్చ జెండా ఊపింది

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

*మోతె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త..*



మోతె మండలంలోని విభాలపురం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రిడా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, వైఎస్ఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్మరణీయ నాయకుడిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన ఆచరణలో చూపిన అభివృద్ధి, ప్రజల పట్ల చూపిన ఆప్యాయత ఎప్పటికీ మరువలేనిదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొక్క వీరస్వామి ,గంట వీరబాబు, వెంకటేశ్వర్లు,మహేష్ ,సాయిలు రామ్ రెడ్డి ,కర్ణాకర్ రెడ్డి ,అంజయ్య, లక్ష్మణ్ ,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.